28 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 234 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు

పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



# నేటినుంచే మేడారం జాతర

- మొదలైన జాతర సందడి
- పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం
- భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం





**ములుగు,జనవరి27 వెలుతురు:** రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్మాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్‌ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు



### నేటి నుంచి మేడారం సమ్మక్క జాతర



ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కెసిఆర్, కెటిఆర్



## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టు సంఘాలు

## సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి

గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం



**హైదరాబాద్,జనవరి27( వెలుతురు):** సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా



- ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక
- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు
- 31న నామినేషన్ల పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని

**హైదరాబాద్,జనవరి27 వెలుతురు:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్






## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం

- ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ
- వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

**న్యూఢిల్లీ,జనవరి27 వెలుతురు:** భారత్–ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్–ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్– 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొదించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా–ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు



## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

- యువతకు పార్టీలో సముచిత స్థానం
- అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం
- పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్



**అమరావతి,జనవరి27 వెలుతురు:** టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజికన్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్

## దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా

నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం

8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి





**నల్లగొండ,జనవరి27 వెలుతురు:** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

- అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢఛారి
- కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్
- మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత



**హైదరాబాద్,జనవరి27 వెలుతురు:** తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు.

## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

**న్యూఢిల్లీ,జనవరి27 వెలుతురు:**

ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్-ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ,జనవరి27 వెలుతురు:**

బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతనమంగళవారం అఖజలపక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజాసమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు. సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి కెఆర్ సురేశ్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

**హైదరాబాద్,జనవరి27 వెలుతురు :**

తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్ద పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్దులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్దులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్దం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**హైదరాబాద్,జనవరి27 వెలుతురు:**

రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవాన్ని కాపాడేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల అక్రిడిటేషన్ అంశంపై అన్ని పాత్రికేయ సంఘాల సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని గతంలో విడుదల చేసిన జీవోలో మార్పులు చేర్పులు చేసి కొత్త జీవోను జారీ చేశామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రిగారి కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా అందరికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.

## సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి

జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా? కాదా? స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టర్లను రింగ్ చేసి ప్రజాధనం దోపిడీకి యత్నిస్తున్నారు. ప్రభుత్వం రూ.వేల కోట్లు కొల్లగొడుతోందని సింగరేణి కార్మికులు గుర్తించాలి. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్‌ను కోరాం' అని కేటీఆర్ తెలిపారు.

## నేటినుంచే మేడారం జాతర

నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గ్దదెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజా ము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గ్దదెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

## మేడారం జాతర శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లేవారికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అమ్మవార్ల దర్శనంతో కృపకు పాత్రులై, ఆధ్యాత్మిక శాంతిని పొందాలని సీఎం ఆకాంక్షించారు. దర్శనానంతరం ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. మేడారం జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని సీఎం తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. జాతర ఏర్పాట్లపై ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కెసిఆర్, కెటిఆర్

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ఆదివాసీ దేవతలు సమ్మక్క సారలమ్మలు ప్రతీకలని కేసీఆర్ అన్నారు. కొంగు బంగారమై, కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పులకు మొక్కులు తీర్చుకునేందుకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం జాతర కుంభమేళాను తలపిస్తూ ఆధ్యాత్మిక కేంద్రమై కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సమాజాల సబ్బండ కులాల సంస్కృతి సాంప్రదాయాలకు పదేళ్ల బీఆర్ఎస్ పాలన పెద్దపీట వేసిందని కేసీఆర్ పేర్కొన్నారు. గోదావరిలోయ పరివాహక ప్రగతితో సమాంతరంగా సాగిన ఆధ్యాత్మిక అభివృద్ధిని ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో ప్రగతి తిరిగి పుంజుకొని, తెలంగాణ ప్రజలు సుభిక్షంగా జీవించేలా దీవించాలని సమ్మక్క సారలమ్మ దేవతలను కేసీఆర్ ప్రార్థించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భక్తులందరికీ మేడారం జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను కొలుస్తూ భక్తులు ప్రతీ రెండేళ్లకొకసారి ఎంతో వైభవోపేతంగా జరుపుకునే అతిపెద్ద ఉత్సవం మన మేడారం జాతర' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే జాతర ఈ జాతర అని కొనియాడారు. సమ్మక్క సారలమ్మల పోరాట స్ఫూర్తికి, త్యాగనిరతికి ప్రతీక ఈ సమ్మక్క సారలమ్మ మహా జాతర అని తెలియజేశారు. తెలంగాణతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే 'తెలంగాణ కుంభమేళా' మేడారం జాతర అని కేటీఆర్ అభివర్ణించారు. సమ్మక్క, సారలమ్మ తల్లుల దీవెనలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం

గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి.యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷-జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు.ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు



బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ.8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# టిడిపిలో కార్యకర్తలే అధినేతలు



ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఉదయాన్నే ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న లోకేశ్.. పార్లమెంటరీ కమిటీ సభ్యులను స్వయంగా ఆహ్వానించారు. ప్రతి సభ్యుడితో దాదాపు రెండు గంటల పాటు ఓపికగా ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సచివాలయ కార్యక్రమాలను రద్దు చేసుకుని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలు క్లాసులు నిర్వహించనున్నారు. సాయంత్రం వరకు పార్టీ సీనియర్ నేతలు పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ముగింపు సమావేశంలో కమిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

వెలుతురు

# ఐదు కీలక జాతీయ అంశాలపై పార్లమెంట్ తక్షణమే చర్చ జరపాలి

**- ఎంపీ ల అందరికీ డా. రేఖ బోయలపల్లి విజ్ఞప్తి**

**హైదరాబాద్, వెలుతురు జనవరి 27:**




దేశ ఆర్థిక భవిష్యత్తు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను ప్రభావితం చేసే ఐదు కీలక జాతీయ అంశాలపై పార్లమెంట్‌లో తక్షణ చర్చ జరగాల్సిందే అని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ రాజకీయాలకు అతీతంగా, జాతీయ ప్రయోజనాలను ముందుంచి, అన్ని గౌరవనీయ ఎంపీ లు ఈ అంశాలపై పార్లమెంట్‌లో అత్యవసర చర్చ కోరాలి అని విజ్ఞప్తి చేశారు. తక్షణ చర్చకు రావాల్సిన అంశాలుగా: భారత్EU ఫ్రీ ట్రేడ్ డీల్, కేంద్ర బడ్జెట్ 2026 (నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అసమానతలు), మహిళల భద్రతబాలికల గల్లంతు & మానవ అక్రమ రవాణా, సమాఖ్య వ్యవస్థకేంద్రరాష్ట్రాల ఆర్థిక సంక్షోభం, విద్య & యువత ఉపాధి అత్యవసర పరిస్థితి అంశాలను ఆమె ప్రస్తావించారు. "జాతీయ ప్రాముఖ్యత గల అంశాలపై పార్లమెంట్ మౌనం ప్రజాస్వామ్యానికి హానికరం. దేశ ప్రయోజనాల కోసం అన్ని ఎంపీ లు బాధ్యతాయుతంగా స్పందించాలి" అని డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు.

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు.ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్, హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. ఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదని కవిత వ్యాఖ్యానించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు.

## మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# సిట్ విచారణకు హాజరైన సంతోష్ రావు



**హైదరాబాద్,జనవరి27( వెలుతురు):**

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో సిట్ అధికారులు ఆయనను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలంటూ సిట్ సోమవారం ఆయనకు నోటీసులు ఇచ్చింది. దాంతో ఇవాళ సంతోష్‌రావు సిట్ అధికారుల ఎదుట విచారణకు వచ్చారు. సోమవారం సిట్ నోటీసులు అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను రేపు సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరవుతానని, కేసు సంబంధించి వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెబుతానని అన్నారు. కాగా ఇదే కేసులో గతంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లను కూడా సిట్ విచారించింది. వారి వాంగ్మూలాలను నమోదు చేసింది.

# స్వచ్ఛతా పక్వాడా, అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో 'గాంధీ మార్గం' కార్యక్రమాన్ని నిర్వహించిన సీబీసీ

***'వైష్ణవ జన తో' తెలుగు వెర్షన్‌ను 'గాంధీ మార్గం' ద్వారా ప్రదర్శించిన సీబీసీ***

**హైదరాబాద్ వెలుతురు జనవరి 27:**

స్వచ్ఛతా పక్వాడా, అమరవీరుల దినోత్సవం, వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), బొల్లారంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సహకారంతో మంగళవారం రోజున గాంధీ మార్గం అనే కార్యక్రమం ద్వారా 'వైష్ణవ జన తో' భజనను నాటక రూపంలో ప్రదర్శించింది. ప్రదర్శన అనంతరం పెద్దఎత్తున విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. మహాత్మాగాంధీ ఆశయ స్ఫూర్తితో విలువలతో కూడిన జీవన విధానాన్ని ప్రోత్సహించటం దీని లక్ష్యం. ఈ కార్యక్రమంలో సీబీసీ అధికారులు, సిబ్బందితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 5, 2026 వరకు హైదరాబాద్‌లోని వివిధ పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాల్లో ఇటువంటి కార్యక్రమాలను సీబీసీ నిర్వహించనుంది.









# ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

- పెండింగ్ లో ఉన్న డీఏ, పీఆర్సీ, హెల్త్ ఇన్సూరెన్స్, ఎన్ క్యాష్ మెంట్ బకాయిలను చెల్లించాలి
- విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బిజెపి అండగా ఉంటుంది
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పీఆర్సీలను ప్రకటించాలి
- ఇది ఆరంభం మాత్రమే .. ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన బిజెపి పోరాటం
- గాంధీ చౌక్ (ఇందిరా పార్కు) లోని బిజెపి మహాధర్నాలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య






**హైదరాబాద్ వెలుతురు జనవరి 27:**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇరవై ఒక్క వేల ఐదు వందల మంది ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీ, డీఏ, ఇన్సూరెన్స్ , ఎన్ క్యాష్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కులోని ధర్నాచౌక్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు అధ్యక్షతన ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి, అంజిరెడ్డి లు ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగుల ప్రయోజనాలను తక్షణమే చెల్లించాలని బిజెపి మహధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బిజెఎల్పీ లీడర్ మహేశ్వర్ రెడ్డి,కాటిపల్లి వెంకట రమణా రెడ్డి,మాజీ ఎమ్మెల్సీలు పొంగులేటి సుధాకర్ రెడ్డి, కాటేపల్లి జనార్ధన్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి (తపస్ రాష్ట్ర అధ్యక్షులు), హన్మంతరావు, పెంటయ్య, రిటైర్మెంట్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, తపస్, పీఆర్టీయూ నాయకులు, రిటైర్మెంట్ ప్రభుత్వ ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

### మల్క కొమరయ్య (టీచర్స్ ఎమ్మెల్సీ)

రాష్ట్రంలో ఉన్న రిటైర్మెంట్ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 21,500మందికి రిటైర్మెంట్ ప్రయోజనాలతో పాటు సర్వీస్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీచ్చి తీరా అధికారంలోకి 18 నెలలు గడుస్తున్న బకాయిలను విడుదల చేయకపోవడం వల్ల వారు ఆర్థిక సమస్యలను ఎదుర్కుంటున్నారు. డీఏ, పీఆర్సీ, హెల్త్ ఇన్సూరెన్స్, గ్రూప్ ఇన్సూరెన్స్, పెన్షన్ బకాయిలను ఏకమొత్తంగా వెంటనే చెల్లించి, రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి .ప్రభుత్వం దిగివచ్చి, రిటైర్డ్ ఉద్యోగులతో పాటు సర్వీస్‌లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కూడా విడుదల చేసే వరకు క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తూ, తెలంగాణ బిజెపి తరపున ఉద్యోగుల పక్షాన అండగా నిలుస్తాము.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల



మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కోరారు.

### ఎన్ రాంచందర్ రావు (బిజెపి రాష్ట్ర అధ్యక్షులు) వ్యాఖ్యలు

గత ఎన్నికల్లో తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను నడిరోడ్డుపై వదిలేసింది. పెండింగ్ డీఏ, పీఆర్సీలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను చెల్లించకుండా ఉద్యోగులను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెడుతుంది. ఒకవైపు కేంద్రంలోని మోదీ సర్కారు పీఆర్సీలు, డీఏలు క్రమంగా ఇస్తుంటే తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం హక్కుపరంగా రావాల్సినవాటిని ఇవ్వకుండా హరిగోస పెడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు తలచుకుంటే ప్రభుత్వాలే కుప్పకూలిపోతాయి. ఇప్పటికైన కాంగ్రెస్ సర్కారు కళ్లు తెరిచి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఇది ఆరంభం మాత్రమే. ప్రభుత్వం దిగిరాకపోతే ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

### ఆర్ కృష్ణయ్య (రాజ్యసభ సభ్యులు) వ్యాఖ్యలు

ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ముందు చూస్తే నొయ్యి.వెనక చూస్తే గొయ్యి లెక్క మారింది.పదవి విరమణ తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు బకాయిల కోసం కళ్లు కాయలు కాసేదాక ఎదురుచూస్తున్నారు. సమయానికి రావాల్సిన బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలను ఎదుర్కుంటున్నారు. కాంట్రాక్టర్ల బిల్లులను చెల్లిస్తే పర్సెంటేజీలు వస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తే రావని బిల్లులు ఇవ్వడం లేదని విశ్రాంత ఉద్యోగులు వాపోతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బకాయిలను చెల్లించాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

### డా. చిన్న మైల్ అంజిరెడ్డి(ఎమ్మెల్సీ) వ్యాఖ్యలు

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలు తక్షణమే చెల్లించాలి .కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు వారి రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించకుండా, వారిని అరిగోస పెడుతుంది. ప్రభుత్వం రిటైర్డ్ ఎంప్లాయిస్ జీవితాలతో చెలగాటం ఆడుతున్నది. వారు దాచుకున్న డబ్బులు వారికి ఇవ్వకుండా వేధిస్తున్నది. వేలాది మంది ఉద్యోగులు రిటైర్ అయి 22 నెలలు దాటినా.. ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదు.అనారోగ్య సమస్యలు, అప్పుల బాధతో ఇప్పటి వరకు 40 మందికి పైగా రిటైర్డ్ ఎంప్లాయీస్ చనిపోయారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను ప్రభుత్వం తక్షణమే వడ్డీతో సహా విడుదల చేస్తేలా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తాం. ప్రభుత్వం రిటైర్డ్ ఎంప్లాయీస్ కు హక్కుగా వారి బకాయిలను చెల్లించాలి.రిటైర్డ్ ఎంప్లాయీస్ సమస్య ల పరిష్కారం కోసం.. మీకు బీజేపీ అండగా ఉంటది.

### ఏవీఎన్ రెడ్డి (మండలి ఎల్పీ లీడర్-ఎమ్మెల్సీ) వ్యాఖ్యలు

నేను ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసి పదవి విరమణ పొందిన రోజే నాకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందాయి. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో పదవి విరమణ తీసుకున్న విశ్రాంత ఉద్యోగులకు సన్మానించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కు సంబంధించి చెక్కులను అందజేసేవాళ్లు. తెలంగాణ వచ్చాక ఆ సంప్రదాయం మారిపోయింది. పదేండ్లు బీఆర్ఎస్ పాలనలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలతో పాటు హక్కుపరంగా రావాల్సినవాటిని ఇవ్వలేదు.తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను గాలికొదిలేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేయాలని ఎల్పీలీడర్ ఏవీఎన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు



- **నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితులకు పరిహారం**
- **సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు**

**న్యూఢిల్లీ,జనవరి27 వెలుతురు:**

యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరపున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

# సంపాదకీయం.. మేడారం.. ఓ మహా జనజాతర !

తెలంగాణలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నాచితకా జాతర్లను ప్రతీ గ్రామంలోనూ..ఆయా ప్రాంతాల్లోనూ చూస్తుంటాం. జాతరలో అనేక రకాల దేవతలను స్మరించుకుంటుంటారు. ఒక్కో జాతర ఒక్కో లక్ష్యంగా సాగుతుంది. స్థానిక దేవతులకు మొక్కులు చెల్లించుకునే జాతరలు ఈ ప్రాంతంలో కోకొల్లు. కొమురవెల్లి, కొత్తకొండ.. కొండపోచమ్మ...ఇలా అనేక జాతరలు ప్రసిద్ధి చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక జాతరలు సాగుతుంటాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే..మేడారం జాతర మరో ఎత్తు. కేవలం గిరిజన సంప్రదాయాలకే పరిమతమైన ఈ జాతర ఇప్పుడు సర్వజనావళి ఆమోదంగా మారింది. ఇక్కడి సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవడం కోసం గిరిజనేతులరే ఎక్కువగా వస్తున్నారు. గద్దెలను దర్శించుకోవడం, బంగారం సమర్పించుకోవడం.. మొక్కులు చెల్లించుకోవడం వంటివన్నీ గిరిజన సంప్రదాయంలో సాగినా...అందరినీ ఆకట్టుకునే, ఆకర్శించే జారతగా మేడారం మారింది. అలాగే జాతర నాలుగు రోజులు కోట్ల రూపాయల వ్యాపారం కూడా సాగుతుంది. సామాన్య వ్యాపారులకు ఇక్కడ బతుకు సాగుతుంది. మొత్తంగా మేడారం... జనజాతరకు రంగం సిద్ధం అయ్యింది. రెండేళ్ల కోమారు జరిగే జాతర కోసం ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తుంటారు. అమ్మవార్లను దర్శించుకోవడం ఆయనవాయితీగా పెట్టుకున్నవారికి మేడారం జాతర ఓ మహాపండగ. కుటుంబాలతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడం..తృప్తిగా ఇంటికి రావడంతో మనసు పులకించి పోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామం మేడారం ఇవాళ ప్రపంచ




వ్యాప్తంగా తలెత్తుకుని చూసేలా సిద్ధం అయ్యింది. నిజానికి మేడారం పేరులోనే ఒక మహత్తు ఉందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ పేరు చెప్పగానే గిరిజనులు సహా, ఇక్కడికి వచ్చే భక్తులు పులకించి పోతారు. కొత్త చైతన్యం కానవస్తుంది. అమ్మవారిని దర్శించుకోగానే సరికొత్త జీవితంలోకి అడుగు పెడుతుంటారు. అంతా అమ్మదయ అన్న ధీమాతో జీవనాయనం సాగిస్తుంటారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర నిర్వహణ జిల్లా పాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ లాంటిదే. అయితే వారు కూడా అలవోకగా ఈ జారతను నిర్వహిస్తుంటారు. అందుకు అమ్మదయ కూడా కారణం కావచ్చు. దాదాపు కోటి మందికి పైగా గిరిజనులు, గిరిజనేతరులు హాజరయ్యే ఈ జాతర గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. ఒక అటవీ కుగ్రామంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్న ప్రాంతంలో జరిగే ఈ జాతరను గిరిజన కుంభమేళాగా అభివర్ణిస్తారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తజన కోటి ఏయేటికాయేడు పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. కేవలం ఆ తల్లుల దర్శనం చేసుకుంటే చాలు తమ కష్టాలు మాయం అవుతాయన్న భరోసాతో భక్తులు వస్తుంటారు.అందుకే ఏటేటా భక్తుల రాక పెరుగుతోంది. ఎంతోమంది ఎడ్ల బండ్లలో మేడారానికి వచ్చి కనీసం మూడు రోజులు బస చేస్తారు. ఇక్కడే వంటావార్పు చేసుకుని తమ జీవితం ధన్యమయ్యిందని భావిస్తారు. మతాలు, దేశాలు, పద్ధతులు వేరైనా సరే జాతరలు సహజంగా జరిగేవే. కానీ, ఏ జాతరకూ లేని ప్రత్యేకతలు, ఏ జాతరలోనూ కనిపించని విశిష్టతలు మేడారంలో కనిపిస్తాయి. గలగల పారే సంపంగివాగులో పుణ్యస్నానాలు చేసే కుంభమేళా లాంటి దృశ్యాలు ఇక్కడా కనిపిస్తాయి. గణగణ మోగే గంటలు హిందూ దేవాలయాల వాతావరణాన్ని ప్రతిధ్వనిస్తాయి. కొండకోనల మధ్య జనసందోహం శబరిమలను తలపిస్తుంది. తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించే మరో తిరుమల ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతర కేవలం కోయల సంప్రదాయాలను గౌరవించడం, గుర్తించడం వరకు మాత్రమే పరిమితం కాదు.

నమ్మిన జనం కోసం ప్రాణమైనా ఇవ్వాలనే ఓ సందేశం కూడా అంతర్లీనంగా ఉంటుంది. యుద్ధంలో గెలిచిన కాకతీయులు సామ్రాజ్యాన్ని విస్తరించుకుని చక్రవర్తులయ్యారు. పోరాటం చేసిన మేడరాజులు మాత్రం దేవుళ్లు అయ్యారు. అయితే ఇక్కడికి వచ్చే వారెవ్వరూ గత చరిత్రలోకి వెళ్లరు. అమమవార్లపై ఉన్న నమ్మకంతో మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీమళ్లీ వస్తామని మొక్కుకుంటారు. మేడారం మహా జాతరకు అందుకే భక్తులు పోటెత్తుతారు. సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం లక్షలాదిగా తరలివస్తుంటారు. వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర పరిసరాలు కిక్కిరిసిపోయిన, దర్శనం అవుతుందా కాదా అన్న సందేహం లేకుండా ముందుకు సాగుతుంటారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేయడం ఆనవాయితీ. ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతుంటారు. గుడిలో దేవుడు..పూజారి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పొర్లు దండాలు వంటివన్నీ ఏవీ లేని ఈ జాతర తెలంగాణ జాతరల్లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. కోటానుకోట్ల మందికి ఆర్య దైవంగా సమ్మకక్క-సారలమల్మ జాతర నాలుగు రోజులు రంజుగా సాగనుంది.

## మేడారంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్

**- పలు రూట్లలో రహదారుల విస్తరణ**

**- ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్దీరణకు పెద్దపీట**

**ములుగు,జనవరి27 ( వెలుతురు):**
మేడారం జాతరకు లక్షలాది వాహనాల్లో తరలివస్తుండటంతో ట్రాఫిక్ నియంత్రణ సవాల్‌గానే ఉంటుంది. ఈ సమస్యను తగ్గించేందుకు ఈసారి మేడారానికి సమీపంలోని రోడ్లు.. వంతెనల విస్తరణకు ప్రాధాన్యమిచ్చారు. రూ.100 కోట్లు వెచ్చించి జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో 39 ప్రధాన రహదారులను అభివృద్ధి చేశారు. 10 రోడ్లు, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. వాహనదారులకు ప్రయాణ సౌలభ్యం ఏర్పడనుంది. క్యూలైన్లలో తోపులాటకు ఆస్కారం లేకుండా వెడల్పుగా శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం, గద్దెల దర్శనం సందర్భంలో తోపులాట నివారణ, రద్దీ సందర్భాల్లో చోరీల కట్టడి అంశాలపై పోలీసుశాఖ భారీ కసరత్తు చేసింది. ట్రాఫిక్ నియంత్రణకు రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసింది. 33 చోట్ల దాదాపు 1500 ఎకరాల్లో మూడు లక్షల వాహనాలు నిలిపేలా పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వినియోగిస్తూ యాప్ ద్వారా ట్రాఫిక్ చిక్కులు, దర్శన సమయాల్లో రద్దీని నియంత్రించే చర్యలు చేపట్టనున్నారు. తప్పిపోయే అవకాశం ఉన్న పిల్లలు, వృద్ధులకు క్యూఆర్ కోడ్ ద్వారా జీపీఆర్‌ఎస్‌ను అనుసంధానం చేసి ఇట్టే గుర్తించే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. సీసీ కెమెరాలు..ఫేస్ రికగ్నేషన్ స్టాఫ్ట్‌వేర్‌తో దొంగలను పట్టుకొనేందుకు సీసీఎస్, షీటీమ్‌లు సన్నద్ధమయ్యాయి. జాతరకు ఆర్టీసీ విశాలమైన ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. 4 వేల బస్సులను ప్రయాణికులను తరలించేం దుకు సిద్ధంగా ఉంచింది. ఈ నెల 31 వరకు మొత్తంగా 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం వర్తింపజేశారు. జాతర భక్తులకు జంపన్నవాగు వద్ద సౌకర్యాలు ఆధునికీకరించారు. ఘాట్లు మరమ్మతులు చేశారు. బావుల్లో పూడిక తీసి.. మోటార్లతో వాగులోకి నీరు ఎత్తుపోసే ఏర్పాట్లు చేశారు. స్నానాల అనంతరం దుస్తులు మార్చుకోవటానికి మహిళలకు షెడ్లు సిద్ధంగా ఉంచారు. ప్రమాదాల నివారణకు 350 మంది ఈతగాళ్లను సిద్ధంగా ఉంచనున్నారు. జాతరలో వంటల సందర్భంలో ప్రమాదాల నివారణకు 268 మంది అగ్నిమాపక సిబ్బంది శకటాలతో సిద్ధంగా ఉన్నారు.

## మేడరాం జాతరలో కీలకంగా వైద్య సేవలు

**- 50పడకల అస్పత్రితో ఏర్పాటు**

**- ప్రత్యేకంగా 30 హెల్త్ క్యాంపులు**



**ములుగు,జనవరి27( వెలుతురు):**
మేడారం జాతరలో వైద్యశాఖ సేవలు కీలకంగా మారాయి.ఈసారి 50పడకల అస్పత్రితో పాటు ప్రత్యేకంగా 30 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. 5,192మంది మెడికల్, పారా మెడికల్ సిబ్బందిని నియమించారు. జాతర సమయంలో 24గంటలు సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. 649మంది వైద్యాధికారులు, 154మంది ఆయుష్ వైద్యాధికారులు, 673మంది నర్సింగ్ అధికారులు, 1,905మంది ఆశ వర్కర్లు, 1,111మంది పారా మెడికల్ సిబ్బంది, 331మంది సూపర్‌వైజరిస్టాఫ్, 700మం ది ఇతర సిబ్బదిని నియమించారు. జాతర అనంతరం కూ డా వ్యాధులు ప్రబలకుండా 10మెడికల్ క్యాంపులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితో పాటు ములు గు జిల్లా అస్పత్రి, ఏటూరునాగారం ఏరియా అస్పత్రిల్లో వైద్య సేవలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 108 వాహనాలను 15 అందుబాటులో ఉంచుతున్నారు. మరో 15 మొబై ల్ అంబులెన్స్‌లను కూడా జాతరకు తరలిస్తున్నారు.

## పక్కాప్రణాళికతో పోలీస్ శాఖ సన్నద్ధం

**- జాతర కోసం విధుల్లో 13వేల మంది పోలీసులు**

**- డ్రోన్లు, ఏఐ సహకారంతో శాంతిభద్రతల నిర్వహణ**

**- విధుల్లో ఉమ్మడి జిల్లా ఎస్పీలు, ఎసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు**






**ములుగు,జనవరి27( వెలుతురు):**
మేడారం జాతరలో అత్యంత కీలకమైనది పోలీస్ శాఖనే. ట్రాఫిక్‌తో పాటు శాంతిభద్రతల భారం ఆ శాఖపైనే ఉండటంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జాతరలో 13వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్పీలు, ఎసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు కూడా విధుల్లో చేరుతున్నారు. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు మేడారం మహాజాతర ఘనంగా జరగనుంది. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం 8 జోన్లు, 42 సెక్టర్లుగా జాతరను విభజించి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 21 శాఖలకు చెందిన 42,027 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది మేడారంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జాతరలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు ఏఐ సహకారంతో అత్యాధునిక డ్రోన్లు, సీసీ కెమెరాలతో సన్నద్ధం అవుతున్నారు. అలాగే 20 లక్షల మంది భక్తులను సురక్షితంగా జాతరకు చేర్చేందుకు ఆర్టీసీ కార్యాచరణ రూపొందించింది. భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖతో పాటు నీటిపారుదలశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదిరత శాఖలన్నీ కూడా సిద్ధమయ్యాయి. భక్తులకు సెల్ సిగ్నల్స్ సమస్య ఉత్పన్నం కాకుండా భారీగా మొబైల్స్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారు.

గత జాతరలో సుమారు 30వేల మంది భక్తులు తప్పి పోయిన నేపథ్యంలో ఈసారి జియోట్యాగ్ బెస్ట్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకవచ్చారు. వృద్ధులు, పిల్లలకు పస్రా, తాడ్వాయి మార్గాల్లో క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడుతారు. దీంతో ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలిసిపోతాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ప్రస్తుతం మేడారంలో అమలు చేస్తున్నారు. అలాగే శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని 12క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు. అలాగే పాత నేరస్తులను గుర్తించేందుకు అస్పత్రి ప్రాంగణాలు, పార్కింగ్ ప్రాంతాల్లో ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతను వినియోగిస్తున్నారు. అపుమానస్పద వస్తువులను గుర్తించే రియల్ టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు. అలాగే టీజీ క్వెస్ట్ అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను జాతరలో వినియోగిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఎవరు తప్పిపోకుండా, సురక్షిత జాతర లక్ష్యంగా ఏఐ డ్రోన్లు జాతరలో గస్తీ నిర్వహించ నున్నాయి. అలాగే జాతరలో 450 సీసీ కెమెరాలు, 20 డిస్‌ప్లే ప్యానల్స్ వినియోగిస్తున్నారు. కౌడ్ కౌంటింగ్ కెమెరాలు, ఫేస్ రికగ్ననైజేషన్ కెమెరాలను కూడా క్యూలైన్‌లు, అధికంగా భక్తులు ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 42 పార్కింగ్ స్థలాలు, 37 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. వరంగల్ నుంచి పస్రా వరకు నాలుగు కిలో మీటర్లకు ఒకటి చొప్పున పోలీస్ ఔట్ పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే పస్రా నుంచి మేడారం వరకు రెండు కిలో మీటర్లకు ఒకటి చొప్పున పోలీస్ ఔట్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే మొబైల్ పెట్రోలింగ్ టీమ్‌లు, మఫ్టీ టీమ్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11 క్రేన్లు, 20 జేసీబీలను కూడా సిద్ధంగా ఉంచారు. ములుగు ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

## మహజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు

**- భక్తుల కోసం 4వేల ప్రత్యేక బస్సుల కేటాయింపు**

**ములుగు,జనవరి27( వెలుతురు):**
మేడారం మహజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి 20 లక్షల మంది భక్తులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. 4వేల ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసింది. 10,441 మంది సిబ్బందిని నియమించి సేవలను విస్తృత పరిచేందుకు ఏర్పాట్లు చేసింది. వరంగల్ రీజియన్‌లో 51 పాయింట్లను ఏర్పాటు చేసింది. హన్మకొండలో హయగ్రీవచారి మైదానం, వరంగల్‌లో పండ్ల మార్కెట్‌లో మేడారం బస్సు పాయింట్స్‌ను ఏర్పాటు చేసింది. అలాగే జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఆర్టీసీ వినూత్న తరహాలో కొత్త స్కీం ప్రవేశ పెట్టింది. 30మంది భక్తులు ఉంటే ఇంటికే ఆర్టీసీ బస్సును పంపిస్తుంది. ఇప్పటికే మేడారం ప్రసాదాన్ని(బెల్లం) భక్తులకు ఇంటికి చేర్చేందుకు ప్రత్యేకంగా కార్గో సర్వీసు ప్రారంభించింది. అలాగే బస్సు సౌకర్యాలు, చార్జీలు, రూట్ మ్యాప్ తదితర వివరాల కోసం ప్రత్యేకంగా మేడారం విత్ ఆర్టీసీ పేరుతో ఓ యాప్‌ను రూపొందించింది. గత జాతరలో 3491 బస్సుల ద్వారా 16.82 లక్షల మంది ప్రయాణికులను చేరవేయగా, ప్రస్తుతం 20లక్షల మంది భక్తులను తరలించనున్నారు. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలతో పాటు




హైదరాబాద్ రీజియన్ నుంచి బస్సులను కేటాయించారు. మేడారంలో 50 ఎకరాల్లో తాత్కాలిక బస్టాండ్‌ను ఏర్పాటు చేసి 9 కిలోమీటర్ల పొడవుతో 50క్యూలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకేసారి 20వేల మంది భక్తులకు వసతి కల్పించనున్నారు. ప్రయాణికుల నిరీక్షణ, సిబ్బంది విశ్రాంతి గదులు, నిర్వహణ కార్యకలాపాల కోసం 1.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేశారు. వెయ్యి బస్సుల పార్కింగ్ కోసం మేడారంతో పాటు కామారంలో సౌకర్యాలు కల్పించారు. 7వేల మంది డ్రైవర్లు, 1811 మంది కండక్టర్లు, 759 మంది భద్రతా సిబ్బం ది, 153 మంది అధికారులతో కలిసి మొత్తం 10,441 మంది ఉద్యోగులకు విధులు కేటాయించారు. ట్రాఫిక్ జామ్ లాంటి సమస్యలు ఏర్పడకుండా పెట్రోలింగ్ పార్టీని సైతం నియమించారు.

## జాతరలో మంచినీటి వసతి

**- 5,500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు**

**ములుగు,జనవరి27( వెలుతురు):**
మేడారంలో భక్తుల కోసం గ్రామీణ నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ ద్వారా రూ.13.70కోట్ల వ్యయంతో 57రకాల పనులను చేపట్టారు. జాతరలో 5,500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు చేశారు. వీటిలో 517 బ్యాటరీ ఆఫ్ టాప్స్, 47సిస్టెర్న్లు, 312 సిస్టర్స్ టాప్స్, 10 చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. 2024లో 5,222 నల్లాలు ఏర్పాటు చేయగా, ఈసారి 5,500నల్లాలను ఏర్పాటు చేశారు. మేడారం ప్రధాన రహదారి, ఆలయం పరిసరా ప్రాంతాలు, పార్కింగ్ ప్రాంతాలు, వివిధ గ్రామాల నుంచి వచ్చే రహదారులు, చెరువులు, జంపన్నవాగు సమీపంలో మరుగుదొడ్లతో పాటు తాగునీటి సౌకర్యాలు కల్పించారు. జాతరలో మొత్తం 5,700టాయిలెట్లు నిర్మించారు. 285 బ్లాకులుగా ఏర్పాటు చేశారు. వీటిని నిరంతరం శుభ్రం చేసేందుకు 255మంది సిబ్బందిని నియమించారు. అలాగే జాతరలో పారిశు ద్ధం కార్యక్రమాల కోసం 5వేల మంది శానిటేషన్ సిబ్బందిని నియమించారు. రోజుకు మూడు షిఫ్టులుగా విభజించి 25సెక్టార్‌లలో పని చేయనున్నారు.

## ఒక లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు వెలుతురు జనవరి 27:** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన అరేళ్ల శంకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని మంగళవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో శంకర్ కుటుంబ సభ్యులకు అందచేశారు.

## మాజీ మంత్రి వర్యులు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మల పాండురంగా రెడ్డి



**అమీన్పూర్ వెలుతురు జనవరి 27:** అమీన్పూర్ డివిజన్ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ సమ్మక్క సారక్క జాతర మహోత్సవంలో బాగంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి గారి నివాసంలో బోనాల కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు పాల్గొన్నారు.

## ఇచ్చోడ మండలంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు



**ఇచ్చోడ మండలం వెలుతురు జనవరి 27:**
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున ఆదిలాబాద్ జిల్లా , ఇచ్చోడ మండలం కేంద్రం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల (బాలికలకు) విద్యార్థినుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈకార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా జి. ప్రదీప్ కుమార్ గౌడ్ ఎంవిఐ ఎం. స్వేత ఏ ఎం వి ఐ ,, గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ , లలిత జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ స్కూల్ , కళాశాల టీచర్లు విద్యార్థిని లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అతిథులు రహదారి భద్రత ప్రాముఖ్యతపై మాట్లాడుతూ రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం, మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసివిగా ఉంటాయి. ముఖ్యంగా జీబ్రా క్రాసింగ్ రోడ్డు వద్ద ఎలా ఉంటుందో మరియు ఎలా దాటాలో తెలియజేయడం జరిగింది.మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.ప్రాథమిక చికిత్స గురించి తెలియజేయడం జరిగింది .రాహవీర్ పథకంలిలి గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి లిలిగోల్డెన్ అవర్ (ఒక గంటలోపు)లిలి లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రమాద బాధితులను సమీప ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించిన వారికి ప్రభుత్వం తరఫున రూ.25,000/- వరకు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేయబడుతుందని, ఈ విషయంలో పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సిరికొండ మండలం కేంద్రంలో రహదారి భద్రతా మాసోత్సవాలు



**సిరికొండ మండలం వెలుతురు జనవరి 27:**
రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా మంగళవారం రోజున ఆదిలాబాద్ జిల్లా,సిరికొండ మండలం కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం , జూనియర్ కళాశాల విద్యార్థినులకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ, రహదారి సూచికలు (సంకేతాలు) యొక్క ప్రాముఖ్యతను వివరించి, అవి రోజువారీ జీవితంలో ఎలా పాటించాలో స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పాదచారులుగా, సైకిల్ / వాహన ప్రయాణికులుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి అవగాహన పొందారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి మాత్రమే కాకుండా, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా మెటారు వాహనాల చట్టం ప్రకారం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్త్ డిపార్ట్మెంట్ వారు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స ఎలా చేయాలో తెలియజేయడం జరిగింది. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకి తీవ్ర గాయాలు తగలకుండా రక్షణ లభిస్తుంది. ఇది చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన ప్రాణాలను కాపాడుకునే ముఖ్యమైన భద్రతా చర్య.చివరగా, రహదారిపై సురక్షితంగా ప్రవర్తిస్తామని, ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటిస్తామని విద్యార్థులతో కలిసి రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ గౌడ్ , శ్వేత, ఏ ఎం వి ఐ ,గంగారాం , ప్రైమరీ హెల్త్ కోఆర్డినేటర్, సంధ్యారాణి ప్రిన్సిపాల్ , పాఠశాల , కాలేజీ ఉపాధ్యాయులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఓసిలు సంక్షేమ పథకాలు, రాజకీయ పదవులకు దూరమవుతున్నామని జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు అన్నారు



**బషీర్బాగ్ వెలుతురు 27 జనవరి :**
ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు) రిజర్వేషన్లపై జరుగుతున్న అసత్య ప్రచారాలు, కుట్రలను సహించబోమని ఓసి జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాల కారణంగా మున్సిపల్ వార్డు రిజర్వేషన్లలో ఓసిలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో నిర్వహించిన ఓసి జేఏసీ రాష్ట్ర సమావేశంలో జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, జాతీయ చైర్మన్ నల్ల సంజీవ్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాడిశెట్టి పశుపతి పాల్గొని మాట్లాడారు.రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఓసిలు సంక్షేమ పథకాలు, రాజకీయ పదవులకు దూరమవుతున్నారని తెలిపారు. ఇటీవలి స్థానిక ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా ఓసి అభ్యర్థులు ఆర్థిక, అంగబలం ముందు నిలవలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల వార్డు రిజర్వేషన్లలో ఓసిలను అణగదొక్కే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. శాస్త్రీయంగా లేని రిజర్వేషన్లను వెంటనే సవరించకపోతే మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం తప్పదని హెచ్చరించారు. అలాగే, రాజ్యాంగబద్ధంగా అమలులో ఉన్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో వయోపరిమితి పెంచాలని, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఆదాయ పరిమితిని పెంచాలని ప్రభుత్వాలను కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిర్వహించనున్న జాతీయ స్థాయి ఓసిల మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అది దేవాలయమే, మట్ కాదు, అతను మహాంత్ కాదు నాంపల్లి- గౌరవ హైకోర్టు ఆర్డర్





**బషీర్ బాగ్ వెలుతురు 27 జనవరి :**
1937 నిజాం కాలంలో భక్త హనుమాన్ సమాజం అనే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ హనుమాన్ దేవాలయము. 1942లో శ్రీరామ విగ్రహం స్థాపించిన తరువాత శ్రీ రామభక్త సమాజం 2004 వరకు గుడి లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వాహిస్తూ వస్తున్నారు. రామ్ భరోసే దాస్ అనే పూజారికి రామ భక్త సమాజం వారు, పూజలు నిర్వహించడానికి, పూజారిగా ఆశ్రయం ఇచ్చారూ. రామ్ భరోసే దాసు పూజలు నిర్వహిస్తూ తన కుటుంభంతో అక్కడే ఒక గదిలో ఉంటు, దురుదేశంతో గుడిని, గుడి స్థలంన్నీ ఆక్రమించుకొని తన సొంత ప్రయోజనాలకి వాడుకుంటూ, భక్తులతో గొడవలు పెట్టుకుంటూ ఉన్నాడు. 1995 లో ఒక ఘాజ ఆర్డర్ సృష్టించుకొని తను మహంత్ గా, దేవాలయాన్ని మట్ గా చెప్పుకుంటూ ఇష్ట రాజ్యం గా వ్యవహరిస్తు ఉండెవాడు. మహన్త్ ఆఫ్ ద టెంపుల్ అని మఠం పెరు స్థాపించి ఆర్డర్ తెచ్చుకొని...అప్పటి నుండి ఆలయం ఆవరణలో ఇష్టానుసారంగా సొంత ప్రయోజనాల కోసం భవనం కట్టారు. 2004లో ఒక భక్తుడు, శ్రీ పిల్లి గురు మూర్తి, ఒక రివిజన్ వేసి ప్రశ్నించారు. అది దేవాలయము, మట్ కాదు అని ముంతకాబ్, గెజిట్ నోటిఫికేషన్ లో దేవాలయము అని, అతను మహాంత్ కాదు అని, =.జీ.జ, ఎండోమెంట్ వారికి హైదరాబాద్ ఆర్డర్ ఇచ్చారూ. తరవాత గవర్నమెంట్ వారు కూడా, దాని పైనా పద్ద రివిజన్ లో ఆ ఆర్డర్ ని ధ్రువీకరిస్తు ఆర్డర్ ఇచ్చారు. రామ్ భరోసా దాస్ ఈ ఉత్తర్వులు పై హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి ప్రశ్నించారు. పిటిషనర్ తరపు వీ=ూ శ్రీనివాస్, ఙూ భూక్యా మాంగి లాల్ నాయక్, పిల్లి గురుమూర్తి తరపు సీనియర్ న్యాయవాది డబ్ల్యు.బి.శ్రీనివాస్, కె.రామలింగేశ్వర శర్మ, కె.కావ్య న్యాయవాదులు అందరు వాదనలు వినిపించారు. అందరి వాధనలు విని, ఒరిజినల్ రికార్డ్ అంత పరిశీలించి, సీనియర్ న్యాయవాది గారి వాదనాలు ఏకీభవిస్తు, గౌరవ న్యాయమూర్తి కె.శరత్ రిట్ పిటిషన్ కొట్టేసారు హైకోర్టు ఆర్డర్ 09/01/2026 ప్రకారం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్స్ సిబ్బందితో వచ్చి 27-01-2026 న శ్రీ రామ హనుమాన్ మఠం అని ఉన్న బోర్డు తీసి, శ్రీ హనుమాన్ దేవాలయం అని బోర్డు పెట్టి, దేవాలయమును భక్తుల అందరి సమక్షములో స్వాధీనం చేసుకున్నారు. సహాయ కమీషనర్ ఆఫ్ ఎండోమెంట్స్- కె.శేఖర్ శ్రీమతి సురేఖ - ఇన్స్పెక్టర్, కె. సురేందర్ కుమార్ చి.రామ్ బాబు, చి.ప్రసాద్, చి.శ్యామ్, నరేందర్, రాము - రామ భక్త సమాజం సభ్యులు డా.డియోకర్, టి.సురేందర్, ప్రవీణ్ పిళ్లే, సురేందర్ జైస్వాల్ - భాగ్యనగర్ సేవా సమితిస్థానికులు మరియు అనేక ఇతర భక్తులు.పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు

**- ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**






**ఎల్బీనగర్, వెలుతురు జనవరి 27 :**
తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డీలర్ల సమస్యల పరిష్కార లక్ష్యంగా మంగళవారం ఎల్బీనగర్లోని కేకే గార్డెన్లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, స్థానిక శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, డీలర్లు ఐక్యంగా ఉండి తమ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డీలర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, డీలర్లు ప్రతి గ్రామంలో ప్రజలకు ఇంటి బంధువుల్లా సేవలందిస్తున్నారని, గ్రామ స్థాయిలో నూటికి 80 శాతం ప్రజలతో వారికి నేరుగా సంబంధం ఉంటుందని తెలిపారు. తాను పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో డీలర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించానని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా డీలర్లకు సంబంధించిన సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి, అవసరమైన సౌకర్యాలు అందేలా కృషి చేస్తానని చెప్పారు. డీలర్లు కోరుతున్న కమిషన్లు, గౌరవ వేతనాలు అందే విధంగా తన సాయశక్తులా ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వైకుంఠం గుప్తా, జెనర్ సెక్రటర్ ఆవుల సంజీవరెడ్డి, కోశాధికారి పరిపెల్లి నాగరాజు, నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మల్లికార్జున్ గౌడ్ జి ఎస్ నందన్నా అమురఇంద్రసేన రెడ్డి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పూస్తే శ్రీకాంత్, మురళి మోహన్ 33 జిల్లాల అధ్యక్షులు పండాల రాజశేఖర్ గౌడ్, శ్రీకాంత్ గుప్తా, సంపత్, రాంప్రకాష్ రెడ్డి, వివేక్, పవన్, రమేష్ ముదిరాజ్, వరుణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామాగా కంచి మహేందర్

***స్వంత నిధులతో ఎల్బీఎస్ నగర్లో కంచి మహేందర్ చొరవతో బోరు ఏర్పాటు.***



**కూకట్ పల్లి జనవరి 27 వెలుతురు:**
ఫతేనగర్ పరిధిలోని ఎల్బీఎస్ నగర్ ప్రాంతంలో ప్రజాసమస్యల పరిష్కారానికి కంచి మహేందర్ మరోసారి తన ప్రజాప్రతినిధి బాధ్యతను చాటుకున్నారు. ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యతో పాటు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన కంచి మహేందర్, రైల్వే ట్రాక్ సమీపంలోని ప్రాంతంలో తక్షణమే బోరు వేయించే కార్యక్రమాన్ని ప్రారంభించించారు. ఈ బోరు పనులను స్వంత ఖర్చులతో నిర్వహించడం ఆయన సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బాలేశ్ తో పాటు ఎల్బీఎస్ నగర్కు చెందిన పలువురు స్థానికులు పాల్గొని తమ సహకారం అందించారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న నీటి సమస్యకు వెంటనే పరిష్కారం లభించడంతో, అక్కడి ప్రజలు కంచి మహేందర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందిస్తూ, మాటలకే పరిమితం కాకుండా చర్యల్లో చూపించే నాయకత్వం,కంచి మహేందర్ ని ప్రజలకు మరింత దగ్గర చేస్తోందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫతేనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషి,ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలి

- **జనరల్ స్థానాల్లో బీసీలకు అన్ని పార్టీలు అవకాశం ఇవ్వాలి**
- **మన ఓట్లు మనం వేసుకోక అగ్రకులాలను నిందించడం సరికాదు.....**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 27:** ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బీసీలు మున్సిపాలిటీలో అధిక శాతం కౌన్సిలర్ లుగా, చైర్మన్ లుగా ఎన్నికవాలనీ బీసీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీసీ లంతా ఐక్యంగా ఉండి పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీ అభ్యర్థికి వేసి గెలిపించుకొని బీసీల సత్తా చాటాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. మన ఓట్లు మనం వేసుకోక అగ్రకులాలను నిందించడం సరికాదన్నారు.పార్టీల గొడుగు కింద ఉండి అగ్రకులాలకు ఓటు వేస్తే మన ఆత్మ గౌరవాన్ని అమ్ముకున్నట్టేనని, డబ్బులు ఉన్న అగ్రకులాలకి పార్టీల టికెట్ ఇస్తామంటే ఊరుకునేది లేదు.జనరల్ స్థానంలో కూడా బీసీలకు మా జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు టికెట్లు ఇవ్వాలని లేని పక్షంలో ఆయా పార్టీలను బొంద పెడతామని హెచ్చరిస్తున్నాం.

## ఘనంగా సగరపు ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట వెలుతురు న్యూస్ జనవరి 27:**
మోదీన్ పురం సర్పంచ్ గారి తమ్ముడు సగరపు ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తమ అభిమానుల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శ్రేయోభిలాషులు, సన్నిహితులు చాలా ప్రాంతాలలో ప్రతి సంవత్సరం వేడుకగా జరిపి సాంఘిక సేవా కార్యక్రమాలను చేయడం తనకు చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమం లో తల్లీ తండ్రులు సుకునమ్మ వెంకటయ్య, బాబాయ్ శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 27**
మంగళవారం నాడు హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సచివాలయంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహంపై పార్లమెంట్ ఇంచార్జి అజహరుద్దీన్ తో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మదన్ మోహన్, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ హౌజింగ్ ఎఇ

**ఆదిలాబాద్,జనవరి27( వెలుతురు):**
లంచం తీసుకుంటూ ఔట్ సోర్సింగ్ ఏఈ శ్రీకాంత్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని హౌసింగ్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఏఈగా పనిచేస్తున్న శ్రీకాంత్ రూ.10,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. నార్నూర్లోని ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన ఫొటోలను ఆన్లైన్లో అప్డేట్ చేయడానికి ఏఈ శ్రీకాంత్ లబ్దిదారుల వద్ద నుంచి రూపాయలు 20,000 డిమాండ్ చేశాడు. దీంతో లబ్దిదారులు ఏసీబీని ఆశ్రయించారు. వారి సూచన మేరకు పదివేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. నిందితున్ని ఏసీబీ కరీంనగర్ కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

- షాపులో దొరకని యూరియా యాపులో దొరుకుతుందా.
- ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇవ్వాలి.
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 27:**



యాసంగి సీజన్ ప్రారంభమైనా రైతు భరోసా అందకపోవడంతో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతు భరోసా అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యి మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమయ్యి వరినాట్లు ముగిసి 10 రోజులు గడిచింది, కూలీల ఖర్చు,ట్రాక్టర్ దున్నకం,ఎరువులు మొదలగుఖర్చుల పెట్టుబడికి చేతిలో డబ్బులు లేక ప్రయివేటు వ్యక్తుల వద్ద వడ్డీకి అప్పులు తెచ్చి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.సంక్రాంతికి వేస్తామన్న ప్రభుత్వం పండగ పోయి కూడా పది రోజులు గడిచిందన్నారు. వెంటనే రైతు భరోసా విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం సన్నరకాలకు బోనస్ ప్రకటించి అమలు చేయడంలేదన్నారు. దాన్యం కొనుగోలు చేసి 50 రోజులు గడుస్తున్నా ఇప్పటికి రైతులకు బోనస్ అందడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని రాష్ట్రప్రభుత్వ తీరు మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయిందిన్నారు.రైతులకు అందించే యూరియా యాప్ లో తీసుకోవాలనే నూతన నిబంధన పెట్టడంతో రైతులకు సాంకేతికతపై అవగాహన లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడతారని, ఇతర మండలాలకు వెళ్లి తెచ్చుకోవాలంటే ఆర్థిక భారం మోయాల్సివస్తుందని అన్నారు.ఇప్పటికే యూరియా బయటే దొరకక రైతులు అవస్థలు పడుతుంటే కొత్త నిబంధన సరికాదని అన్నారు. షాపులో దొరకని యూరియా యాపులో ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు.రైతుల పంట సమస్యలపై, చీడ,పీడలు, సస్యరక్షణ, ఎరువు మందుల వినియోగంపై వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతులకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య,శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, రైతు సంఘం మాజీ మండల అధ్యక్షుడు అంబటి సురేందర్ రెడ్డి, కూనూరు వెంకటేశం, దాడి మల్లారెడ్డి, దాడి శుభాష్ రెడ్డి,బల్గురి ఉపేందర్, కూనూరు మల్లేశం, కందుల మధుసూదన్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**మునుగోడు, జనవరి 27 (వెలుతురు):**



దివ్యాంగులు ఎవరి మీద ఆధారపడకుండా ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగుల లబ్ధిదారులకు 6 టీవీఎస్ జూపిటర్ స్కూటీలు, 4 ట్రైసైకిళ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం మానవీయ కోణంలో సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. దివ్యాంగులు అందరితో పాటు చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, ఎంపీడీవో యుగంధర్, సిడిపిఓ లావణ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సూపర్డెంట్ విజయభాస్కర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఉపాధ్యాయుడు లేకపోవడం బాధాకరం

- ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గోపగోని ఉదయ్.

**మునుగోడు, జనవరి 27 (వెలుతురు):**



మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు నెలలుగా తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడం బాధాకరమని అఖిల భారత విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు గోపగోని ఉదయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉపాధ్యాయులు లేకపోవడంతో సిలబస్ పూర్తికాక విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావడంలో నష్టపోతున్నారని తెలిపారు. విద్యా హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తక్షణమే తెలుగు ఉపాధ్యాయులను నియమించాలని, లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి

- సుద్దాల గ్రామంలో విషాదఛాయలు

**గుండాల, జనవరి 27 (వెలుతురు):**



గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో మంగళవారం ఉదయం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు యామగాని బక్కయ్య గౌడ్ వయస్సు(50) వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టుపై నుంచి కిందపడిపోయాడు.ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే 108 అత్యవసర వైద్య సేవల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆయన మృతి చెందారు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.కుటుంబానికి ఏకైక ఆధారమైన బక్కయ్య గౌడ్ మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.ఈ సంఘటనతో సుద్దాల గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది.

## సీతారాంపురంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

**గుండాల, జనవరి 27 (వెలుతురు):**



గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గుండాల మండల విద్యుత్తు శాఖ ఏఈ అంబాల నరసింహ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 28వ తేదీ బుధవారం రోజున సీతారాంపురం గ్రామానికి విచ్చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన,నిరంతర విద్యుత్తు సరఫరా అందించడమే లక్ష్యంగా ఈ నూతన సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్తు సమస్యలు తగ్గి,రైతులు,గృహ వినియోగదారులు, వాణిజ్య కార్యకలాపాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొననున్నట్లు ఏఈ అంబాల నరసింహ వెల్లడించారు.

## వెలుతురు క్యాలెండర్ ఆవిష్కరణ



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 27**

నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేటలో వెలుతురు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్.. పేట మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ మాజీ సర్పంచ్ సుధాకర్ సంగమేశ్వర్ వెంకయ్య బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల, జనవరి 27 (వెలుతురు):**

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లో మేడారం మహా జాతర పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆవిష్కరించారు. సమ్మక్క, సారలమ్మ వన దేవతల మేడారం మహా జాతర జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న నేపథ్యంలో దర్శనాలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా నుండి ఆర్.టి.సి బస్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వన దేవతల దర్శనాలకు వెళ్లే భక్తులు జాగ్రత్తగా వెళ్లి భక్తి శ్రద్ధలతో దేవతల కృప పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి కె. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ ఖైసర్

**వెలుతురు నారాయణఖేడ్, జనవరి 27:**



సంగారెడ్డి జిల్లా :- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్. ఆర్.పి.సి) సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ ఖైసర్‌ను నియమిస్తున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దు తెలిపారు. బషీరాబాద్‌లో నిర్వహించిన ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ నియామకాన్ని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవోదయ సిద్దు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణలో ఖైసర్ సేవలు ప్రశంసనీయమని, సామాజిక సేవా రంగంలో ఆయనకు ఉన్న అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు. కొత్త



బాధ్యతలు స్వీకరించిన ఖైసర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సంస్థ చైర్మన్ నవోదయ సిద్దు, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

## పల్లె దవాఖానాలు పటిష్ఠంగా వైద్య ఆరోగ్య సేవలు అందించాలి

- రంగారెడ్డి జిల్లా డియమ్ఎచ్ఓ డాక్టర్ లలితా దేవి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 27:**

రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో వైద్య సేవలు అందిస్తున్న 158 పల్లెదవాఖాన వైద్యులతో రంగారెడ్డి జిల్లా డి. యమ్. అండ్. ఎచ్. జ. డావ లతితాదేవి సమీక్ష సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డి.యమ్.ఎచ్.ఒ. డా॥ లలితా దేవి ప్రశంగిస్తూ పల్లెల్లో మాతా కోశు సంక్షేమం కార్యక్రమాలో, అసంక్రమిత వ్యాధులు, క్యాన్సర్ డేర్, వయో వృద్ధుల సేవలు, పన్నెండు వైద్య సేవల కార్యక్రమాలు పల్లెదవాఖాన లో పరిధిలోని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బూజుఐ ట్రైనింగ్ లో ప్రతిభ సాధించిన



వైద్యులకు ప్రశంస పత్రాలు మరియు నిరంతర శీఅశ్రీఙఅవ వైద్యసేవలు (గ్రామాలలో అందించుటకు ×త్వతీఅవ్ (డాంసుల్స్ మరియు ంఙఎ ఝతీఙం రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి అందించారు ఈ యొక్క కార్యక్రమంలో ాాఎఎశ్రీ. ఐవీజుఎూ, డాక్టర్ పాపారావు, పల్లెదవాఖాన ప్రోగ్రాము అధికారి డాక్టర్ వినోద్, డాక్టర్ రాజేష్, డూప్యూటీ ఐవీజుఎూ లు, ప్రోగ్రామ్ అధికారులు, డెమో శ్రీనివాసులు, డీపీఓ అక్రమ్ మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయసముద్రం చెరువును పరిశీలించిన రంగనాథ్

- ఎఫ్‌టిఎల్ పరిధిలో పేదల ఇళ్ల జోలికి వెళ్లమని హామీ
- వరదముంపు నుంచి చెరువులను కాపాడడమే లక్ష్యమని వెల్లడి

**సంగారెడ్డి,జనవరి27( వెలుతురు):**

జిల్లాలోని ఆర్సీపురంలోని రాయసముద్రం చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న పరిణామాలను పరిశీలించారు. రాయసముద్రం చెరువు పరిశీలనలో భాగంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో హైడ్రా గురించి జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఇప్పటికే నిర్మించబడి, ప్రజలు నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. హైడ్రా రంగంలోకి దిగగానే ఇళ్లను నేలమట్టం చేస్తుందనే భయాన్ని ప్రజల మనసుల్లో నుంచి తొలగించే ప్రయత్నం చేశారు. నిబంధనల ప్రకారం చెరువుల రక్షణ ముఖ్యం అయినప్పటికీ, సామాన్యులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తమకు లేదని ఆయన స్పష్టం చేశారు.చెరువుల విషయంలో హైడ్రా ప్రధాన



లక్ష్యం వరద ముప్పును నివారించడం. ఇందులో భాగంగా చెరువు అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న నిర్మాణాల పట్ల కఠినంగా ఉండక తప్పదని ఆయన వివరించారు. ఒకవేళ అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉండి, నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలిగిస్తుంటే.. అలాంటి ఇళ్లను తొలగించడం తప్పనిసరి అవుతుందని చెప్పారు. అయితే, ఇలాంటి సందర్భాల్లో ఇళ్లను కోల్పోయే వారికి ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం చెల్లిస్తామని ఆయన ప్రకటించారు. ఒకటి రెండు ఇళ్ల కోసం మొండిగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు లక్షలాది మంది ప్రజలు నీట మునిగి ఇబ్బంది పడాల్సి వస్తుందని, అలాంటి విపత్తును ఆపడమే హైడ్రా ప్రాధాన్యత అని వివరించారు. హైడ్రా తీసుకునే ప్రతి చర్య వెనుక ప్రజా ప్రయోజనం దాగి ఉంటుందని రంగనాథ్ తన పర్యటనలో నొక్కి చెప్పారు. లక్షలాది మంది ఇబ్బంది పడకుండా ఉండాలంటే కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, కానీ అవి ఎప్పుడూ చట్టబద్ధంగా , మానవతా దృక్పథంతోనే ఉంటాయని భరోసా ఇచ్చారు. చెరువుల పునరుద్ధరణ , నాలాల ఆక్రమణల తొలగింపు ద్వారా నగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడటమే తమ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.



## ఉత్తమ ఉద్యోగి సేవ అవార్డు పొందిన గాలయ్య

- ఎమ్మార్వో ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గాలయ్యకు సన్మానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 27:**

మండల తహసీల్దార్ కార్యాలయం లో సీనియర్ అస్టెంట్ గా పనిచేస్తున్న గాలయ్య ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్వో ఆఫీసులో సినియర్ అస్టెంట్ పనిచేస్తున్న గాలయ్య 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగి సేవ అవార్డు జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి కాంగ్రెస్ నాయకులు నోముల ప్రవీణ్, నోముల విష్ణు, పెరుమాండ్ల నవీన్, సుర్వి సతీష్ గౌడ్, చిప్పలపల్లి జితేందర్, నోముల కృష్ణ పాల్గొన్నారు.

## ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆధ్వర్యంలో అరైవల్ అలైవ్ పోగ్రామ్

- హాజరైన కొమ్మాయిగూడెం సర్పంచ్ మారెపల్లి మల్లారెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 27:**

స్థానిక భువనగిరి న్యూ వివేరా హోటల్ లో, భువనగిరి ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన " అరైవల్ అలైవ్ " అవర్నెస్ ప్రోగ్రాం కి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో, కలిసి పాల్గొన్న కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం గ్రామ, పట్టణ ప్రాంతంలో వున్నా ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహనా, ప్రమాదలను అరికట్టి, ప్రజలకి సురక్ష జీవితం గడపాలని సూచించడం జరిగింది.కార్యక్రమం అనంతరం స్థానిక ఎస్పి ఆకాంక్ష్ యాదవ్ ని రామన్నపేట మండల సర్పంచిలతో కలిసి సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ డీజీపీ మధుసూదన్ రెడ్డి , రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై నాగరాజు , వివిధ హోదాల్లో వున్నా అధికారులు, రామన్నపేట మండల సర్పంచ్ లు, యువత పాల్గొనడం జరిగింది.

### అదృశ్యమైన దుబ్బాక వాస్తేయుడు గుండాల శ్రీనివాస్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 27:**

పిర్యాదు అయిన దుబ్బాక గ్రామానికి చెందినా గుండాల మల్లేశ్వరి తన భర్త గుండాల శ్రీనివాస్ వయస్సు 38 సంవత్సరాలు. తేది 03.12.2025 రోజు ఉదయం 12.00 గంటల సమయం లో రామన్నపేట కు వచ్చి. తిరిగి ఈ రోజు వరకు ఇంటికి రాలేదు.ఇంటికి రాకుండా తేది 13.12.2025 రోజు తన తల్లి తో ఫోన్ లో చివరిసారిగా మాట్లాడినాడు. పిర్యాది తన భర్త గురించి బందువుల దగ్గర మరియు చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము.

## శివమ్మా కాలనీ సమస్యలపై కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర...

**- డ్రైనేజీ, సీసీ రోడ్ల పెండింగ్ పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ...**



**కూకట్ పల్లి జనవరి 27 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మా కాలనీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ నగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబంధించి కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ అంశాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన మంజూరు చేయించి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో 90 శాతం పైగా అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ లోపల ప్లాస్టింగ్ లేకపోవడం వల్ల తరచూ పూడుకుపోయి జామ్ అవుతున్న సమస్యను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి, అన్ని మ్యాన్‌హోల్స్ లోపల సిమెంట్ ప్లాస్టింగ్ చేయించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పాదయాత్రలో జి.హెచ్.ఎం.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, యూబీడీ నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి. నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్ఎఫ్ఏ వెంకటరెడ్డి, మల్లేష్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, కె. నరసింహులు, మన్యం, ఆది నారాయణ, గిరి, రాఘవేంద్ర, కృష్ణ, శ్రీను, బి. నరసింహ, రమేష్, సురేష్, సుధాకర్, సత్తయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**

అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పై కామారెడ్డి పట్టణ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పట్టణంలోని 22వ 25వ వార్డులకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి షబ్బీర్ అలీ చిత్రపటానికి మంగళవారం నాడు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అభివృద్ధి బాటలో కామారెడ్డి నియోజకవర్గ రూపురేఖలు మారాలన్నా, మౌలిక సదుపాయాలు మెరుగుపడాలన్నా అది కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరియు షబ్బీర్ అలీ గారి పర్యవేక్షణలోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో జరగని అభివృద్ధి ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో పట్టాలెక్కుతోందని వారు కొనియాడారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యకర్తలు, షబ్బీర్ అలీ గారు నిలబెట్టిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. 22, 25 వార్డులతో పాటు పట్టణంలోని అన్ని వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి, ఆ విజయాన్ని షబ్బీర్ అలీ కి కానుకగా ఇస్తామని కార్యకర్తలు నినదించారు. కామారెడ్డిని అభివృద్ధి పథంలో నిలపడం షబ్బీర్ అలీ కే సాధ్యం. సి ఎం రేవంత్ రెడ్డి పాలనలో నిధుల వరద పారుతోందన్నారు. ఈసారి మున్సిపాలిటీ మనదే అని స్థానిక నాయకులు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గుడుగుల శ్రీనివాస్, సిద్ధిఖ్, భాను ప్రసాద్, యూనిస్, భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ఇన్చార్జులు మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 27**

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని 8 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిలక్ష్మీనర్సాగౌడ్ తెలిపారు. మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలో గల పార్టీ కార్యాలయంలో పలువురు అభ్యర్థులు జనసేన పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జనసేన పార్టీ చీఫ్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు తెలంగాణలో జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో 15 నుంచి 16 వార్డుల్లో జనసేన పోటీలో ఉంటుందని, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లకు గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. వార్డుల్లో సమస్యలు తెలుసుకుని మేనిఫెస్టో తయారు చేస్తామని తెలిపారు. కొండగట్టుకు పవన్ కళ్యాణ్ విరాళం ప్రకటించిన తర్వాత తెలంగాణలో పార్టీకి బలం పెరిగిందని, పార్టీపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో 9 వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తయిందని, పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకుని పవన్ కళ్యాణ్ కు గిఫ్ట్ ఇస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి షాకులు తగులుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతల మోటార్ల దొంగలపై ఉక్కుపాదం మోపాలి - బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్

**- ఒకే నెలలో 27 మోటార్ల చోరీతో రైతుల్లో ఆందోళన**

**- బాధిత రైతులను పరామర్శించి ఎస్పీకి ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు**



**కరీంనగర్ వెలుతురు జనవరి 27:**

అన్నదాతల పాలిట శాపంగా మారిన కరెంటు మోటార్ల దొంగల ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, చోరీకి గురైన మోటార్లను రికవరీ చేయాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజు రాత్రి రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు మోటార్లను ఎత్తుకెళ్లిన ఘటనపై కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఆయన రైతు నాయకులు మావురం మల్లికార్జున రెడ్డితో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. బాధిత రైతులు ముదిగంటి కళాధర్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నారెడ్డి మధుకర్ రెడ్డి, మిర్యాల తిరుపతి రెడ్డి, దాసరి యుగంధర్ రెడ్డిలను పరామర్శించి వివరాలు సేకరించారు. అనంతరం రైతులతో కలిసి రామడుగు ఎస్సై కె.రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. చొప్పదండి సర్కిల్ పరిధిలో కేవలం ఒకే నెలలో 27 మోటార్లు చోరీకి గురికావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు దొంగలను కేవలం "చిల్లర దొంగలు"గా భావించి కఠిన చర్యలకు ఉపక్రమించక పోవడం వల్లే వారి ఆగడాలు పెరుగుతున్నాయని విమర్శించారు. దొంగలతో పాటు, దొంగిలించిన రాగి, అల్యూమినియం కొనుగోలు చేసే స్క్రాప్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని, వారిపై హిస్టరీ షీట్లు తెరవాలని మోటార్ల దొంగతనాలకు వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఏడాది పెద్దకుర్మపల్లెలో నిందితులను పట్టుకున్నప్పటికీ, రైతుల మోటార్లను రికవరీ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ మొదలుకొని చొప్పదండి, జగిత్యాల జిల్లాల వ్యాప్తంగా అంతర్ జిల్లా దొంగల ముఠాలు సంచరిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ వెంటనే స్పందించి, ప్రత్యేక బృందాలను (రాజూవఎఖుశ్రీ ఎఖుఎం) ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని, రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉత్తమ హాస్పిటల్ గా రాందేవ్ రావు ఆసుపత్రికి గవర్నర్ పురస్కారం...

**- గ్రామీణ వైద్య సేవల్లో విశిష్ట కృషికి అరుదైన గౌరవం..**

**కూకట్ పల్లి జనవరి 27 వెలుతురు:**

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని లోక్ భవన్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక "గవర్నర్ ఎక్సలెన్సీ 2025 ఎట్ హోమ్" కార్యక్రమంలో రాందేవ్ రావు ఆసుపత్రి అరుదైన గౌరవాన్ని అందుకుంది. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, ఫిలాంత్రోపీ వైద్య సేవల్లో విశేష సేవలందించినందుకు ఈ ఆసుపత్రిని తెలంగాణ ఉత్తమ హాస్పిటల్" గా ఎంపిక చేసి గవర్నర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సుధాదేవ్ వర్మ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటెల రాజేందర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, ఐఏఎస్,




ఐపీఎస్ అధికారులు, విదేశీ రాయబారులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాందేవ్ రావ్ ఆసుపత్రి గ్రామీణ ప్రజలకు ఆరోగ్య శిబిరాలు, పాఠశాల ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాలు, ఉచిత కంటి శస్త్రచికిత్సలు ఇతర వైద్య సేవల ద్వారా విశేష సేవలందించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిరక్షణలో ఆసుపత్రి చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డు ప్రకటించారు. ఈ పురస్కారంలో భాగంగా రూ.2 లక్షల నగదు బహుమతితో పాటు ప్రశంస పత్రాన్ని గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ అవార్డును రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డా. కె. కమలాకర్ స్వీకరించారు. అవార్డు సందర్భంగా మంగళవారం ఆసుపత్రి యాజమాన్యం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ గౌరవంతో తమ బాధ్యత మరింత పెరిగిందని, రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలను మరింత సమర్థంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు, జి.వి. రమణ, ఆసుపత్రి సీఈవో డా. ఎన్. యోబు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**- మున్సిపల్ ఎన్నికల షెడ్యుల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**


**- నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు**

**- మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు 2026**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 27**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఞా లు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ూజాదీ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ లు నిజామాబాద్ కలెక్టరేట్ నుండి హాజరుకాగా, కామారెడ్డి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, జెడ్పీ సీఈఓ చందర్ , సంబంధిత జిల్లా



అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (MCC) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది.

ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు:

నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ: 28.01.2026 (బుధవారం) (ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు) నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం) (సాయంత్రం 5.00 గంటల వరకు) నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 (శనివారం) (ఉదయం 11.00 గంటల నుండి) చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ : 31.01.2026 (శనివారం) (పరిశీలన పూర్తయిన వెంటనే) అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం) (సాయంత్రం 5.00 గంటల వరకు) అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 ( సోమవారం) (సాయంత్రం 5.00 గంటలకు ముందు) నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 ( మంగళవారం) (మధ్యాహ్నం 3.00 గంటల వరకు) తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం) (మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత) లిపోలింగ్ తేదీ: 11.02.2026 (బుధవారం) (ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు) రీ-పోల్ (ఉండినట్లయితే): 12.02.2026 (గురువారం) ఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 (శుక్రవారం) (ఉదయం 8.00 గంటల నుండి ) ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి రుణపడి ఉంటా**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 27**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి నిట్టు వినోద భాయ్ వెంకట్రావు ఇంటింటా ప్రచారం లో దూసుకుపోతున్నారు. మంగళవారం నాడు ప్రతి ఇంటిలో ఆప్యాయంగా పలకరించి రాబోయే రోజులలో మీ యొక్క సమస్యలను మరియు వార్డు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని 35 వ వార్డు అభ్యర్థి వినోద బాయ్ తెలిపారు. మరియు వెంకట్రావు మాట్లాడుతూ మాపై నమ్మకం తో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నయీమ్ భాయ్ సహకారంతో 35వ వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. దాదాపు 25 సంవత్సరాల నుండి రాజకీయంలో ఉన్నటువంటి మా కుటుంబం ప్రజల యొక్క కష్టసుఖాలు మాకు తెలుసు కావున 35వ వార్డును కామారెడ్డిలో ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని ఎవరికి ఏ సమస్య వచ్చినా మేము వెంటనే స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో తనిఖీలు

**- 50వేలకు మించి నగదు ఉంటే రషీదు ఉండాలి**

**- ఏడీజీ మహేష్ భగవత్ వెల్లడి**



**హైదరాబాద్,జనవరి27( వెలుతురు):**
మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తక్షణమే రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. అక్రమాలను అరికట్టేందుకు ప్లయింగ్ స్క్వాడ్లు రంగంలోకి దిగాయని ఏడీజీ మహేష్ భగవత్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నగదు రవాణాపై పోలీసులు కఠిన నిబంధనలు విధించారు.. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వ్యక్తులు గరిష్టంగా 50,000 వరకు మాత్రమే నగదును వెంట తీసుకెళ్లాలి. రూ.50,000 కంటే ఎక్కువ నగదు ఉంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలి, లేని పక్షంలో ఆ నగదును సీజ్ చేస్తారు. పోలీసులు నగదు లేదా ఇతర వస్తువులను సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా రిసీట్ ఇస్తారు. దానిపైనే అప్పీల్ చేసుకునే వివరాలు కూడా ఉంటాయి. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ పోలీసులతో పాటు ఫారెస్ట్ , ఎక్సైజ్ శాఖల నుంచి సుమారు 2,000 మంది అదనపు సిబ్బందిని వినియోగిస్తున్నారు. పారదర్శకత కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100శాతంవెబ్ కాస్టింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. హైపర్ సెన్సిటివ్ , క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో నిఘా ఉంచుతారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేసే పక్రియ ప్రారంభమైంది. ఓటర్లందరూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్ , పోలీస్ శాఖ విజ్ఞప్తి చేశాయి.

## వేతన సవరణ, ఐదురోజుల పనిదినాలు

**- బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు**




**న్యూఢిల్లీ,జనవరి27( వెలుతురు):**
ఐదురోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు మంఘలవారందేశవ్యాప్తంగా సమ్మెకు దిగారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వంటి ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ సమ్మె చేపట్టారు. దీంతో బ్యాంకులు మంగళవారం మూతపడ్డాయి. . చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ ముఖ్యమైన డిమాండ్లు నెరవేర్చాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఈ సమ్మెకు దిగాయి. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లలో ప్రధానంగా.. వారానికి ఐదు రోజుల పని దినాలు, వేతనాల పెంపు, పెన్షన్ సంస్కరణలు, 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం పూర్తిగా అమలు కావాలన్నవి ఉన్నాయి. అంతేకాదు, ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు నిరసన, ఆటోమేషన్, ఔట్‌సోర్సింగ్ వల్ల ఉద్యోగాలపై వస్తున్న ముప్పు, పని ఒత్తిడి తగ్గించాలని, మెరుగైన వర్కింగ్ కండిషన్స్ ఉండాలని, సిబ్బంది కొరత తీర్చాలని, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ లేదా మెరుగైన పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగులు కోరుతున్నారు. ఈ డిమాండ్లపై జరిపిన చర్చలు ఫలించకపోవడంతో ఒక రోజు దేశవ్యాప్త సమ్మెకు దిగారు. సమ్మె కారణంగా దేశంలోని దాదాపు అన్ని పబ్లిక్ సెక్టర్ బ్యాంకుల శాఖలు మూసివేశారు. దీంతో బ్యాంకు ఖాతా దార్లకు పరిమిత సేవలు మాత్రమే ఇవాళ అందుబాటులో ఉన్నాయి. ఫలితంగా దేశ వ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యాపారులు, పెన్షనర్లు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

## టీవీ ఛానెల్ డిబేట్‌లో అవమానం

**- గుత్తాకు ఫిర్యాదు చేసిన తక్కళ్లపల్లి**

**హైదరాబాద్,జనవరి27( వెలుతురు):**
టీవీ ఛానెల్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అయిన సిరికొండ మధుసూధనాచారి నేతృత్వంలో.. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఛైర్మన్ కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ తన ఫిర్యాదును ఛైర్మన్‌కు అందజేశారు. ఏబీఎన్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఇటీవల ఏబీఎన్‌లో జరిగిన ఓ డిబేట్ సందర్భంగా రవీందర్ రావును గెట్‌అవుట్ అంటూ అవమానించారు. దీనిపై ఆయన ఫిర్యాదు చేశారు. తక్కళ్లపల్లి రవీందర్ రావుతోపాటు వెళ్లి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతల్లో దేశపతి శ్రీనివాస్, మండలి డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, నవీన్‌రెడ్డి ఉన్నారు.

## బొబ్బిలికి సమీపంలో ఏనుగుల మంద


**- అందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**బొబ్బిలి,జనవరి27( వెలుతురు):**
విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏనుగులు స్వైరవిహారం చేస్తున్నాయి. దిబ్బగుడ్డివలస, రాజుపేట, సీతయ్యపేట గ్రామాల పరిధిలో సంచరిస్తున్నాయి. పిల్ల ఏనుగులతో కలిపి 8 ఏనుగులు పొరుగున ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం, మక్కువ మండలాల సరిహద్దు నుంచి బొబ్బిలి పట్టణ సమీపానికి వచ్చేశాయి. మూడు రోజులుగా మొక్కజొన్న పంటను, రైతులు కళ్లాల్లో నిల్వచేసిన ధాన్యం బస్తాలను ధ్వంసం చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులకు ఆహారం దొరకకపోవడం, విశాఖ–రాయపూర్ వెళ్లే రైళ్ల రాకపోకల శబ్దాలతో ఏనుగులు ఇక్కడి నుంచి కదలడం లేదని అటవీ అధికారులు తెలిపారు.

## ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ పరీక్షలలో హయత్ నగర్ విద్యార్థుల ప్రభంజనం

***ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మ్యాథమేటికల్ ఒలింపియాడ్స్ నిర్వహించగా హయత్‌నగర్ విద్యార్థుల ప్రభంజనం***

**హయత్‌నగర్ వెలుతురు జనవరి 27:**
హయత్‌నగర్ పాఠశాలలో నిర్వహించిన (ISMO ) ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మ్యాథమేటికల్ ఒలింపియాడ్స్ పరీక్షలలో ఈ–ఛాంప్స్ విభాగంలో విద్యార్థులు తమ ప్రతిభను సత్తా చాటారు, పాఠశాలలో నిర్వహించే పరీక్షలలో కాకుండా ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ సబ్జెక్టులపై అవగాహన పెంచడానికి నిర్వహించబడతాయి, విద్యార్థులు పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడతాయి. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులు మొదటి స్థానంలో ముందుంటారు. ఈ క్రమంలో పరీక్షలలో నారాయణ– ఆల్ ఇండియా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ర్యాంకులు సాధించారు,ఆల్ ఇండియా 5 వ ర్యాంకు అద్వితరెడ్డి స్టేట్ 2 వ ర్యాంకు, గోకుల అద్విత రెడ్డి ఆల్ ఇండియా 7 వ ర్యాంకు స్టేట్ 4 వ ర్యాంకు ,సయ్యద్ అనాస్ ఆల్ ఇండియా 9 వ ర్యాంకు స్టేట్ 5 వ ర్యాంకు, మంగ అనన్య మరియు ఆల్ ఇండియా 10వ ర్యాంకు స్టేట్ 6వ ర్యాంకు, కనకబండి మిన్వి యాదవ్ ఇలా నారాయణ– ఆల్ ఇండియా మరియు రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రతిభను చాటారు. ఈ



కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల యజమాన్యం పై హర్షం వ్యక్తము చేసారు, నారాయణ విద్యాసంస్థల డి.జి.యం గోపాల్ రెడ్డి, ఎ.జి.యం రవీంద్రబాబు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయుల గురించి ఎ. ఓ. చంద్రశేఖర్ మట్లాడుతు. విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహించే దిశగా ఉండాలని పేర్కొన్నారు.

## ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టాలి

**- మౌత్ టు మౌత్ ప్రచారం కొనసాగించాలి**

**- గుజరాత్ తరహా వరుస గెలుపును సాధించాలి**

**- వచ్చే ఎన్నికల్లో ప్రతి బూత్‌లో ఓట్లు పెరగాలే తప్ప తగ్గరాదు**

**- పార్టీలో అంతా యువకులే ఎక్కువగా ఉండడం సంతోషం**

**- జనసేన, బిజెపి నేతలను కలుపుకుంటూ పోవాలి**

**- పార్లమెంటరీ కమిటీల భేటీలో నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి,జనవరి27( వెలుతురు):**
ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టడంలో కీలకపాత్ర పోషించాలని తెదేపా పార్లమెంట్ కమిటీలతో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు.. గుజరాత్‌లా వరుసగా ఎన్నికల్లో గెలవడం అలవాటు చేసుకోవాలన్నారు.2004, 2009లో తెదేపా గెలిచి ఉంటే అభివృద్ధిలో రాష్ట్రం మరోలా ఉండేదని అన్నారు. 43 ఏళ్ల తెలుగుదేశం పార్టీని 48 ఏళ్ల యువగళం లీడ్ చేస్తోందని.. పార్టీలో ఉన్న ఎక్కువ మంది నేతల సగటు వయసు ఇప్పుడు 48 ఏళ్లు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంట్ కమిటీలతో సమావేశం సందర్భంగా సీఎం మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ బూత్‌లో ఓట్లు పెరగాలే కానీ తగ్గ కూడదన్నారు. అందుకు తగ్గట్లుగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్లమెంట్ అధ్యక్షులు ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలంగా తీసుకెళ్లాలి. పవిత్రమైన శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారు. కుప్పానికి హంద్రీనీవా నీరు తెస్తున్నామని డ్రామాలు ఆడారు. పూర్తి చేయకుండానే వెలిగొండను జాతికి అంకితం చేశారు. తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టడం చాలా ముఖ్యం అని పార్టీ నేతలకు సూచించారు. మీడియాలోనే కాదు..మౌత్ టు మౌత్ చెప్పాలి. అప్పుడే క్లారిటీ వస్తుందని నేతలకు దిశానిర్దేశర చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా పార్టీ కేడర్‌కు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దిశానిర్దేశర చేశారు. పార్టీ రోజురోజుకూ మరింత సమర్థవంతంగా పని చేసేలా బలోపేతం కావాలని పేర్కొన్నారు. అందుకే పార్టీలో యువతకు కీలక బాధ్యతలు అప్పగించామని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం మంది కొత్త వారికి, విద్యావంతులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చామని గుర్తు చేశారు. దేశంలోనే యువ పార్లమెంట్ కలిగిన పార్టీగా టీడీపీ నిలిచిందని వ్యాఖ్యానించారు. సమర్థులకే పెద్దపీట వేసినట్టు వెల్లడించిన సీఎం, అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే పార్టీ కార్యక్రమాలకు అధ్యక్షులు, సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారో నివేదికలు తెప్పిస్తామని స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీల పాత్ర కీలకమని చంద్రబాబు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్లమెంట్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీలో పదవులు ఇచ్చేటప్పుడు కార్యకర్తల అభిప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు. జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన చంద్రబాబు.. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే కనీసం పది శాతం అదనంగా సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూటమి మరింత బలపడిందని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, నిర్లక్ష్యం వహించిన వారిని పక్కనపెడతామని హెచ్చరించారు. పార్టీ సిద్దాంతానికి కట్టుబడి పనిచేయాలని, వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవడం నాయకత్వం, శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు.

కార్యకర్తే పార్టీకి అధినేత అని స్పష్టం చేసిన చంద్రబాబు.. ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పసుపు జెండా కోసం త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలని, కార్యకర్తల ద్వారానే పనులు జరగాలన్నారు. సీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అనంతపురం జిల్లా ఆదర్శంగా ఉందని ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని తెలిపారు. డబ్బులతో మాత్రమే రాజకీయాలు నడవవని, ప్రజల నమ్మకమే అసలైన బలం అని చంద్రబాబు స్పష్టం చేశారు. డీఎస్సీని సమయానికి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 6 వేల పోలీస్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12 వేల వరకు పెంచినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ఇప్పుడు పాత్ హోల్ ఫ్రీ రోడ్ల దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పదవులు పొందిన వారి పనితీరును మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తామని, సరిగా పనిచేయకపోతే అవకాశం వేరొకరికి ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పులు రావాలని సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అన్ని ఎన్నికల్లో గెలిచేలా సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ పెట్టండి..

**- క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులు సకాలంలో చేయండి..**

**- రక్షిత తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి..**

**- రక్షిత తాగునీటి పథకాల పనులను వేగవంతం చేయండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**విజయవాడ,జనవరి27( వెలుతురు):**
రక్షిత తాగునీటి సరఫరా పై నిరంతర పర్యవేక్షణ చేయాలని క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులు నిర్వహించి అనంతరం మాత్రమే తాగునీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.తాగునీటి పథకాల నిర్వహణ సురక్షిత మంచినీటి సరఫరా గ్రామీణ నీటి సరఫరా పథకాల పనుల ప్రగతి పై మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ నందు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యే శ్రద్ద తీసుకోవాలని తాగునీటిని సరఫరా పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేసి పరిశుభ్రమైన నీటిని మాత్రమే సరఫరా చేయాలని క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులను సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, మెడికల్ అండ్ హెల్త్, భూగర్భజల శాఖ, విద్యా, మహిళ శిశు సంక్షేమ తదితర శాఖాల అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తాగునీటికి సంబంధించి ఎప్పటికప్పుడు ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్ చేయడం క్లోరినేషన్ కలిపిన మాత్రమే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి నెల బైలాజికల్ టెస్టులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలలు, హాస్టల్స్, అంగన్‌వాడీ కేంద్రాలు పంచాయతీలలో తాగునీటి టెస్టులకు సంబంధించిన తేది నివేదిక వివరాలను పొందుపరుస్తూ తప్పనిసరిగా డిస్ప్లే బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరా చేసేందుకు జలజీవన్ మీషన్ పథకం ద్వారా 534 పనులను మంజూరు కాగా వీటిలో 433 పనులు పూర్తి చేయడం జరిగిందని మరో 101 పనులు పూర్తి చేయవలసి ఉందని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించే గుత్తేదారులు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తాగునీటి సరఫరాలో సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని అవసరమైన చోట్ల మరమ్మతులు చేయడం, పైపులైన్ల లీకేజీలు వంటివి లేకుండా చూడటం, పంపు హౌస్, మోటార్లు సక్రమంగా పనిచేసేలా చూడటం వంటివాటిపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో జెడ్పీ సీఈవో కె. కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ సిహెచ్ తిరుమల కుమార్, ఐసిడిసి పిడి షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా వ్యవసాయ అధికారిణి డిఎంఎఫ్ విజయ కుమారి, డిఇవో చంద్రకళ, డిఎం అండ్ హెచ్‌వో ఎం సుహసిని, డిపివో లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు

**- ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు చంద్రబాబు సూచన**



**అమరావతి,జనవరి27( వెలుతురు):**
గ్లోబల్ మార్కెట్లో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులను పండించేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన రంగాల అభివృద్ధిపై సమగ్ర కార్యాచరణ చేపట్టాలని సూచించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం తెలిపారు. ఆయా ప్రాంతాల్లో మొత్తం 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులు పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువులుగా అభివృద్ధి చేసేలా సమీకృత అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పూర్వోదయ నిధులను వినియోగించి సమగ్రాభివృద్ధి సాధించాలని సూచించారు. అలాగే, 10 జిల్లాల్లో 20కి పైగా పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం.. పడగొట్టినవి నిలబెడదాం అంటూ ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేశారు. ఇక, ఉద్యాన ఉత్పత్తుల సరఫరాకు అనుగుణంగా గ్రామీణ రహదారుల నెట్‌వర్క్, లాజిస్టిక్స్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ఉత్పత్తులు రైతుల వద్ద నుంచి మార్కెట్‌కు సులభంగా చేరేలా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు ఆదాయం పెరిగేలా, రాష్ట్రానికి ఎగుమతుల ద్వారా ఆదాయం వచ్చేలా ఉద్యానరంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.


## శ్రీశైలం టోల్ గేటు వద్ద తనిఖీలు

**- భారీగా పట్టుబడిన నగదు**

**నంద్యాల, జనవరి27 ( వెలుతురు):**
శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టుబడటం కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మహారాష్ట్రకు చెందిన ఓ వాహనంలో రూ.30 లక్షల నగదును అధికారులు గుర్తించారు. టోల్‌గేట్ వద్ద జరిగిన సోదాల్లో ఈ వాహనాన్ని ఆపి సెక్యూరిటీ సిబ్బంది వివరాలు ఆరా తీయగా.. కారు సీట్ కింద ఉన్న బ్యాగులో భారీ మొత్తంలో నోట్ల కట్టలు లభించాయి. నగదుపై కారులోని వ్యక్తులు పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలనూ చూపలేకపోయారు. కారును, నగదును స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు.. విచారణ చేపట్టారు. ఈ డబ్బును ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు? ఎందు కోసం తీసుకొచ్చారనే అనే దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. తనిఖీలలో బయటపడిన నగదు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు పంపారు అక్కడి అధికారులు.

## ఎఐ సాయంతో తను పోలిన నకిలీ మూవీ

**- ఢిల్లీ హైకోర్టులో అకీరా నందన్ పిటిష్**



**న్యూఢిల్లీ, జనవరి27 ( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో అకీరా పేర్కొన్నాడు . ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఎఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరపున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరపున ఆదిత్యా గుప్తా, మెటా తరపున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

## అమరావతి రైతులకు మలివిడత ప్లాట్లు

**- 29న లాటరీ ద్వారా కేటాయించనున్న సిఆర్‌డిఎ**

**అమరావతి, జనవరి27 ( వెలుతురు):**
ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఈ నెల 29న మలివిడత ప్లాట్ల కేటాయింపు జరగనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఈ-లాటరీ విధానం ద్వారా ఎ÷-లాట్లు కేటాయించనున్నారు. నిబంధనల ప్రకారం.. పూర్తి పారదర్శకంగా ఈ-లాటరీ పద్ధతిలో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. అయితే ముందుగా ఈ నెల 28న లాటరీ నిర్వహించాలని ప్రణాళిక ఉండగా.. దానిని 29వ తేదీకి వాయిదా వేశారు సీఆర్డీఏ అధికారులు. సీడ్ యాక్సెస్ రోడ్డు అమరావతి నగరానికి ముఖ్యమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్. ఈ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇటీవల జనవరి 23న రైతులకు లాటరీ ద్వారా భూములు కేటాయించిన విషయం తెలిసిందే. గతంలో భూ సమీకరణ ఉన్న ప్రాంతాల్లో భూములు వచ్చిన రైతుల్లో కొందరు తమకు వేరే చోట భూములివ్వాలని కోరారు. దీంతో ఈ-లాటరీ ప్రక్రియను అనుసరించడంతో పలువురు రైతులు అభ్యంతరాలు తెలిపారు. అయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్న సీఆర్డీఏ అధికారులు.. ఈనెల 29న మరోసారి పూర్తిస్థాయిలో ఈ-లాటరీ ద్వారా తుది విడతలో ప్లాట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.

## జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం

**- అనుమతి లేకుండానే నిర్మాణ పనులు**

**- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా**



**కాకినాడ, జనవరి27 ( వెలుతురు):**
పెద్దాపురం మండలం ఆనూరు పంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మించ తలపెట్టిన జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏపీ ఆర్ సిఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు , పి ఓ డబ్ల్యు లా ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా సందర్భంగా ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ... జిందాల్ పవర్ ప్లాట్ కు సంబంధించిన యాజమాన్యం తన ఆర్థిక రాజకీయ అండదండలతో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, పంచాయతీ తీర్మానం చేయకుండా దౌర్జన్యంగా పవర్ ప్లాంట్ నిర్మించడం అన్యాయమన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల వాతావరణ కలుషితమై ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలవుతారన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కే సతీష్, పివోడబ్ల్యు నాయకులు శిరీష, రైతు కూలీ సంఘం నాయకులు కే రామలింగేశ్వర రావు, వీరబాబు, నాగరాజు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 10 కి.మీ ప్రయాణానికి 45 నిమిషాలు.. ప్రపంచంలోనే అత్యధిక ట్రాఫిక్ కలిగిన రెండో నగరం ఇదే!



**హైదరాబాద్, జనవరి27 ( వెలుతురు):**
ఇప్పటికే ట్రాఫిక్‌కు అపఖ్యాతి పాలైన భారతదేశ టెక్ రాజధాని బెంగళూరు ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే నగరాల్లో ఒకటిగా అవతరించింది. తాజాగా నెదర్లాండ్‌కు చెందిన టామ్ టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. మెక్సికో సిటీ 75.9 శాతం ట్రాఫిక్ రద్దీతో ఈ జాబితాలో మొదటి స్థానంలో నిలవగా బెంగళూరు 74.4 శాతం ట్రాఫిక్ రద్దీతో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ట్రాఫిక్ రద్దీ కలిగిన రెండవ నగరంగా నిలిచిందని పేర్కొంది. అయితే 2014తో పోలిస్తే 2025లో బెంగళూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ 1.7 శాతం పెరిగినట్లు పేర్కొంది. దీన్ని బట్టి చూస్తే బెంగళూరులోని జనాలు ఎక్కువ సమయం రోడ్లపైనే గడుపుతున్నారని అర్థమవుతుంది.బెంగళూరు ప్రయాణికులకు, నివేదికలోని ముఖ్య గణాంకాలను బట్టి చూస్తే.. 2024లో నగరంలో ట్రాఫిక్ రద్దీ సమయంలో 10 కి.మీ దూరం ప్రయాణించడానికి అరగంట సమయం పడితే 2025కు వచ్చే సరికి 10 కి.మీ ప్రయాణించేందుకు సగటున 36 నిమిషాల 9 సెకన్లు పట్టింది.

బెంగళూరులో ఉదయం వేళల్లో ట్రాఫిక్ రద్దీ శాతం 94 శాతంగా ఉంటే అప్పుడు 10 కి.మీ ప్రాణించేందుకు 41 నిమిషాల 6 సెకన్లు పడుతదుంది. అప్పుడు వాహనం సగటు వేగం గంటలకు కవలం 14.6 కి.మీ మాత్రమే ఉంది. ఇక సాయంత్రం సమయాల్లో 115.2 శాతం రద్దీ ఉంటే.. అప్పుడు 10 కి.మీ ప్రయాణిచేందుకు 45 నిమిషాల 27 సెకన్లు పడుతుంది. అప్పుడు వాహనం సగటు వేగం గంటలకు 13.2 కి.మీగా ఉంది. అంటే 15 నిమిషాల్లో కేవలం 4 కిలో మీటర్లు మాత్రమే ప్రయాణిస్తున్నారు.2025లో రద్దీ సమయాల్లో ట్రాఫిక్ కారణంగా బెంగళూరు డ్రైవర్లు 168 గంటలు కోల్పోతారని ఇండెక్స్ అంచనా వేసింది, ఇది 7 రోజుల 40 నిమిషాలకు సమానం అని తెలిపింది. 2024 తో పోల్చుకుంటే ఇది 12 గంటల 46 నిమిషాలు ఎక్కువ. బెంగళూరులో అత్యధికంగా ట్రాఫిక్ రద్దీ కలిగిన మే 17,2025ను అత్యంత చెత్తరోజుగా టామ్‌టామ్ పేర్కొంది.ఇక హైదరాబాద్ విషయానికి వస్తే నగరంలో సగటున 55.5 శాతం ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. ఈ సమయంలో 18 కిలో మీటర్లు ప్రయాణించేందుకు గంట సమయం పడుతుంది. ఈ ట్రాఫిక్ రద్దీ కారణంగా సుమారు నగర వాసులకు 123 గంటల సమయం వృదా అవుతుంది.

అత్యంత ట్రాఫిక్ కలిగిన 35 నగరాల్లో 7 ఇండియావే

2 బెంగళూరు 74.4 శాతం రద్దీ
5 పూణే 71.1 శాతం
18 ముంబై 63.2 శాతం
23 న్యూఢిల్లీ 60.2 శాతం
29 కోల్‌కతా 58.9 శాతం
30 జైపూర్ 58.7 శాతం
32 చెన్నై ? 58.6 శాతం

## ధరణి.. కథ ఇంతింత కాదయా..




**హైదరాబాద్, జనవరి27 ( వెలుతురు):**
బీఆర్ఎస్ హయాంలో తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ భూకబ్జాలకు కేంద్రంగా మారిందని తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ నివేదిక సమర్పించినట్లుగా తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల ప్రక్షాళన పేరుతో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు తాజాగా ప్రభుత్వం నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో తేలినట్లుగా తెలుస్తోంది. సిద్దిపేట, సిరిసిల్ల వంటి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన ఈ విచారణలోగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని చెబుతున్నారు.రికార్డులు సరిగ్గా లేని భూములు, వివాదాస్పదమైన ఖరీదైన ఆస్తులను ఒక మాఫియాగా ఏర్పడి నిబంధనలకు విరుద్ధంగా తమ పేర్ల మీదకు మార్చుకున్నట్లు ప్రాథమిక నివేదిక స్పష్టం చేస్తోంది. అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు మరియు నిషిద్ధ జాబితా లో ఉన్న భూములను అత్యంత రహస్యంగా ధరణి రికార్డుల నుంచి తొలగించి, ప్రైవేటు వ్యక్తుల పేర్లపైకి మార్చినట్లుగా బయటపడిందని చెబుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ శివారు జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి పరిధిలో సుమారు 15,000 ఎకరాల పైచిలుకు ప్రీమియం భూములు అక్రమాలకు గురైనట్లు లెక్కలు తేలాయని నివేదికలో ఉన్నట్లుగా తెలుస్తోంది.వీటి విలువ అక్షరాలా లక్ష కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా. అర్థరాత్రి వేళల్లో పోర్టల్ ఓపెన్ చేసి డేటాను మార్చడం, విదేశాల నుంచి సర్వర్లను ఆపరేట్ చేయడం వంటి తీవ్రమైన అంశాలను విచారణాధికారులు గుర్తించారు. ఇటీవల మీడియాలో వస్తున్న సత్యం స్కాం భూముల వ్యవహారం కూడా ఈ నివేదికలో కీలకంగా మారినట్లు తెలుస్తోంది. గతంలో వివాదాల్లో ఉండి, రిజిస్ట్రేషన్లకు వీలులేని భూములను ధరణిలోని మోడ్యూల్స్ మార్పుల ద్వారా బీఆర్ఎస్ పెద్దలకు అనుకూలంగా మార్చినట్లు ఆరోపణలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4,848 ట్రాన్సాక్షన్లలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని నివేదికలో ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది.ఈ నివేదికను ప్రభుత్వం పూర్తిస్థాయిలో బహిర్గతం చేస్తే, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అతిపెద్ద కుంభకోణాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఫోన్ ట్యాపింగ్ పేరుతో సీరియల్ ను నడుపుతున్నారని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు..తర్వాత ధరణి స్కాంలపై సీరియల్ నడిచే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో పెద్ద ఎత్తున రాజకీయ దుమారాన్ని రేపడం ఖాయంగా కనిపిస్తోంది.

ఆడిట్ కు రెడీ అవుతున్న ప్రభుత్వం

ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై రాష్ట్రవ్యాప్తంగా మిగతా 31 జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కేరళ కేంద్రంగా పనిచేసే సంస్థతో ఇప్పటికే.. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టింది తెలంగాణ ప్రభుత్వం. అయితే ఆ ఆడిట్ పూర్తైందని.. ఆ నివేదికను ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి చెప్పారు.కాగా, పేదలకు చెందిన ఇంచు భూమి కూడా అక్రమార్కులకు దక్కకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 5,500 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లు నిష్పక్షపాతంగా భూ సర్వేలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. కాగా, భూ భారతి స్కీమ్ కింద, రోవర్ టెక్నాలజీని ఉపయోగించి భూమి కొలతలు, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. అందుకోసం సర్వేయర్లకు ఆధునికమైన రోవర్స్ సామగ్రి పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు.నక్షా లేని 5 గ్రామాల్లో పైలట్ ఇప్పటికే సర్వే నిర్వహించామని, ఇందులో ఖమ్మం జిల్లాలోని ములుగుమాడు కూడా ఉందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలులేని 413 గ్రామాల్లో మొదటి విడత సర్వే చేస్తామన్నారు. ఈ భూ సర్వేను విడతలవారీగా పూర్తిచేస్తామని.. భూముల మ్యాప్‌తో పాటు భూధార్ నంబర్లను అందించడంలో లైసెన్స్ సర్వేయర్లు ఉపయోగపడతారని మంత్రి పొంగులేటి తెలిపారు.భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్‌కు మాత్రమే పరిమితం చేయకుండా డీసెంట్రలైజ్డ్ చేశామన్నారు మంత్రి. ఇలా చేయడం వల్ల చాలా వరకు సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని మంత్రి చెప్పారు. అయితే భూభారతి రిజిస్ట్రేషన్లలో భారీ కుంభకోణం జరిగిందనే ఆరోపణలను మంత్రి ఖండించారు. రూ. 1000 – రూ. 15000 కోట్ల స్కామ్ ఆరోపణలు అసత్యం అని చెప్పారు.ధరణి వ్యవస్థలో అవకతవకల కారణంగా రిజిస్ట్రేషన్ లో రూ. 3.90 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి.. సొమ్ము రికవరీకి చర్యలు చేపట్టామని తెలిపారు.

## జీవన్ రెడ్డిని లైట్ తీసుకుంటున్న కాంగ్రెస్



**కరీంనగర్ జనవరి27 ( వెలుతురు):**
తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త, పాత నేతల మధ్య వార్ ఊపందుకున్నట్లు కనిపిస్తుంది. అయితే మిగిలిన చోట్ల కొంత నేతలు కామ్ గా ఉన్నప్పటికీ సీనియర్ నేత జీవన్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పెత్తనం చేసే వారిని ఉపేక్షించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా జగిత్యాల ఎమ్మెల్యేగా గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన సంజీవ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన అప్పటి నుంచి తన అసంతృప్తిని వెళ్లగక్కుతూనే ఉన్నారు. అయినా రాష్ట్ర నాయకత్వం కానీ, కేంద్ర నాయకత్వం కానీ పట్టించుకోవడం లేదు. దీంతో ఇక సమయం వచ్చినప్పుడల్లా జీవన్ రెడ్డి తన అసహనాన్ని బహిరంగంగానే వెళ్లగక్కుతున్నారు. తాను రాజీ పడేది లేదని జీవన్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు హెచ్చరికలు పంపుతున్నారు.కాంగ్రెస్ పార్టీలో అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుడు జీవన్ రెడ్డి ప్రస్తుతం పార్టీ అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గాంధీ భవన్ వేదికగా ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకత్వ అహంపై దెబ్బకొడుతున్నాయి. ఒకప్పుడు రేవంత్ రెడ్డికి గట్టి మద్దతుదారుగా నిలిచిన జీవన్ రెడ్డి, నేడు అదే నాయకత్వం తనను విస్మరించడంపై భగ్గుమంటున్నారు. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన తన వంటి సీనియర్లను గౌరవించడంలో రాష్ట్ర నాయకత్వం విఫలమైందనే భావన ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తి అసంతృప్తి మాత్రమే కాదు, పార్టీ అంతర్గత క్రమశిక్షణకు జరుగుతున్న పెద్ద డ్యామేజ్.జీవన్ రెడ్డి ఆగ్రహానికి ప్రధాన కారణం ఆయన సొంత నియోజకవర్గంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు. జగిత్యాలలో ఆయన ఎవరిపైన దశాబ్దాలుగా పోరాటం చేశారో, అటువంటి నేతలను ఆయనకు కనీసం సమాచారం ఇవ్వకుండా పార్టీలో చేర్చుకోవడం జీవన్ రెడ్డి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసింది. ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాకుండా, నియోజకవర్గంలో పాత శత్రువులకే పెత్తనం అప్పగించడం ఆయన రాజకీయ ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. తన రాజకీయ ఆసక్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న రాష్ట్ర నాయకత్వం, ఆయనను పక్కన పెట్టేయడం సీనియర్ నేతకు మింగుడుపడటం లేదు.త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను కూడా తనకు ఇబ్బందికరంగా ఉన్న నేతలకే అప్పగించడం జీవన్ రెడ్డికి అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. పార్టీలో తనను ఒంటరిని చేస్తున్నారనే ఉద్దేశంతో, ఆయన ఇప్పుడు పార్టీకి ఎంత నష్టం చేయాలో అంతా బహిరంగంగానే చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో కేడర్ అయోమయంలో పడటం, సీనియర్ నేతలే రోడ్డెక్కడం ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చుతోంది.జీవన్ రెడ్డి వంటి కీలక నేతను బుజ్జగించడంలో, తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలమవుతోంది. సీనియర్ల అనుభవాన్ని ఉపయోగించుకోకపోగా, వారిని కించపరిచేలా వ్యవహరించడం వల్ల పార్టీకి దీర్ఘకాలికంగా నష్టం జరిగే అవకాశం ఉంది. జీజీవన్ రెడ్డి అసంతృప్తిని తగ్గించకపోతే జగిత్యాలకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పార్టీపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని కొంత మంది సీనియర్లు అంటున్నారు.జీవన్ రెడ్డి తరచూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంపైన కూడా విరుచుకుపడుతున్నారు. నిజమైన కాంగ్రెస్ నేతలను పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దూరం పెట్టారని, ఇది భవిష్యత్ లో పార్టీ ఎదుగుదలకు మంచిది కాదని చెబుతున్నారు. తాజాగా ఆయన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని కూడా బహిష్కరించి వెళ్లిపోయారు. ఆ సమావేశానికి ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ ను ఆహ్వానించడమే పెద్దాయన కోపానికి కారణం. దీంతో జీవన్ రెడ్డి తాను అనుకున్నది మీడియా ముందు కక్కేసి బయటకు వెళ్లిపోయారు. నిజానికి జీవన్ రెడ్డికి సీనియర్ నేతగా పార్టీ అన్యాయం చేసిందనే చెప్పాలి. పార్టీ కష్టకాలంలో జెండా వదలకుండా అట్టిపెట్టుకుని బీఆర్ఎస్ పై పోరాటం చేసిన జీవన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పదవిలేకుండానే ఇప్పటి వరకూ గడిపారు.ఇక వేచి చూసి లాభం లేదని భావించిన పెద్దాయన వాయిస్ పెంచినట్లు కనపడుతుంది. దీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టడంపై ఆయన వర్గం సీరియస్ గా ఉంది. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జీవన్ రెడ్డి ఇక తాడో పేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లు కనిపిస్తుంది. ఆయన ఇక కీలక నిర్ణయం తీసుకునే అవకాశముందని పరా?టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. మరి జీవన్ రెడ్డిని బుజ్జగించే వారు కూడా ప్రస్తుతం రాష్ట్ర నాయకత్వంలో లేకపోవడంతో ఆయనకు ఢిల్లీ హైకమాండ్ పిలిచి హామీ ఇస్తేనే కాస్త శాంతించే అవకాశముంది. లేకుంటే మాత్రం కాంగ్రెస్ కు నష్టమే.

# రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలి

**- 16 ఏళ్ల లోపు యవతకు సోషల్ మీడియాను దూరం చేయాలి**

**- పొగాకుపై సెస్ బదులు జిఎస్టీతో తీవ్ర గందరగోళం**

**- అఖిలపక్ష భేటీలో టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్**



**న్యూఢిల్లీ,జనవరి27( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రభుత్వాన్ని కోరారు. అఖజలపక్ష భేటీలో ఆయన టిడిపి పక్షాన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రయోజనాలతో పాటు దేశవ్యాప్త సమస్యలను లేవనెత్తినట్లు ఎంపీ తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భేటీలో ప్రధానంగా 16 ఏళ్లలోపు యువతకు సోషల్ మీడియా అందుబాటులో లేకుండా నిషేధించాలనే అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. పొగాకుపై సెస్ స్థానంలో జీఎస్టీ ప్రవేశపెట్టడం వల్ల చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగాకు వాణిజ్యం స్తంభించి పోయిందని.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ అంశంపై చర్చ జరిగి సమస్య పరిష్కారం జరగాలని కోరానన్నారు. ఛార్జ్‌షీట్ నమోదైనా చాలా మంది క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, ఈ అంశంపైనా పార్లమెంటులో చర్చ అవసరమని లేవనెత్తినట్టు ఎంపీ చెప్పారు. పూర్వోదయ పథకం కింద ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను చేర్చినట్లే ఆంధ్ర ప్రదేశ్‌కూ ఈ పథకం వర్తింపజేయాలని.. దీనిపై చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద ఏపీకి 26 వేల కోట్లు మంజూరైనా.. రాష్ట్ర వాటా కింద నిధులు సమకూర్చాల్సి వస్తుందని, కేవలం రూ.2 వేల కోట్ల కేంద్ర నిధులు మాత్రమే వినియోగించుకున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చగలిగితే రాష్ట్రం వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ అంశంపై చర్చ జరగాలని ప్రతిపాదించామని లావు శ్రీకృష్ణదేరాయలు పేర్కొన్నారు. ఢిల్లీలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించింది కేంద్రం. ఈ సమావేశానికి వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, వైసీపీ నుంచి మిథున్ రెడ్డి, పిల్లి సుభాశ్ చంద్రబోస్, బీఆర్ఎస్ నుంచి కేఆర్.సురేశ్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

**- లోకేశ్‌కు అభినందనలు తెలిపిన మంత్రులు, పార్టీ నేతలు**

**- పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు**



**అమరావతి,జనవరి27( వెలుతురు):**

యువగళం పాదయాత్ర ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయానికి చేరుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. యువగళం పాదయాత్ర మూడేళ్ల సందర్భాన్ని గుర్తుచేస్తూ లోకేశ్‌తో కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఏపీ రాజకీయాల్లో యువగళం పాదయాత్ర గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని ఆ పార్టీ నేతలు కొనియాడారు. రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా యువగళం సాగిందని గుర్తుచేసుకున్నారు. 2023 జనవరి 27న కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత ప్రారంభమైన యువగళం పాదయాత్ర.. 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మున్సిపాలిటీలు/ మండలాలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర కొనసాగింది. లోకేశ్ పాదయాత్ర నిర్వహించిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఈ యాత్ర విజయానికి నిదర్శనంగా నిలిచింది. లోకేశ్‌కు రాష్ట్ర పార్టీ అధ్యక్షుల్లు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, సోమిరెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, ఉగ్ర నరసింహారెడ్డి, గణబాబు, ఆదిరెడ్డి వాసు, ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, వేపాడ, గ్రీష్మ, కార్పొరేషన్ ఛైర్మన్లు, తదితరులు అభినందనలు తెలియజేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో లోకేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు మహిళా మంత్రులు అనిత, సవిత. ఈ సందర్భంగా పాదయాత్ర ప్రారంభం నాటి స్మృతులను నేతలు గుర్తుచేసుకున్నారు. నేడు ప్రజలు సంతోషంగా, ప్రశాంతంగా ఉండటానికి యువగళం పాదయాత్రది ప్రధాన పాత్ర అని మంత్రులు అన్నారు. ఎన్నో నిర్బంధాలు, ఆటంకాలను తట్టుకుంటూ, ప్రభుత్వ అవమానాలను భరిస్తూ.. ప్రజల కోసం నాడు లోకేశ్ పాదయాత్ర కొనసాగించారని తెలిపారు. నేడు తమకు పదవులు వచ్చాయంటే అందుకు కారణం కూడా యువగళం పాదయాత్రే అని మంత్రులు వెల్లడించారు.

# ఎంపి భరత్ కబ్జాలో 54 ఎకరాలు

**- స్వాధీనం చేసుకోవాలంటూ సిపిం ధర్నా**

**విశాఖపట్టణం, జనవరి27( వెలుతురు):**

ప్రభుత్వ భూమి 54 ఎకరాలను కబ్జా చేసిన విశాఖపట్నం ఎంపి భరత్ పై చర్యలు తీసుకోవాలంటూ గీతం మెడికల్ కాలేజీ ఎదుట మంగళవారం సిపిఎం నిరసన చేపట్టింది. అతడిని వెంటనే అరెస్ట చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ భూముల్లో పేదులు, బడుగు బలహీన వర్గాలకు ఇళ్లు నిర్మించాలని కోరారు. జీవీఎంసీ లో ఈ భూముల పై కౌన్సిల్ అమోదానికి పెట్టిన భరత్ పైన రెవెన్యూ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి 30 న జీవీఎంసీ కౌన్సిల్ లో అజెండా పెట్టడాన్ని సిపిఎం నేతలు వ్యతిరేకించారు. ఎంపి భరత్ ఆక్రమించిన భూములను తక్షణమే పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో కేంద్ర కమిటీ సభ్యులు కే.లోకనాథం, సిపిఎం విశాఖపట్నం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఆర్ కే ఎస్ వి కుమార్, డా.బి.గంగారావు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అరకొర సాయం

**- సకాలంలో చెల్లించని బోనస్**

**- ఆరు గ్యారెంటీలు... అసలు గ్యారెంటీలు పోయాయి**

**- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల**

**నిజామాబాద్, జనవరి27( వెలుతురు):**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు గుప్పించి, ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ప్రధానంగా పెట్టుబడి సాయం రూ.15వేలు, రైతుబీమా, రూ.2లక్షల్లోపు రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగుకు ఉచిత విద్యుత్, సాగు నీరు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు వంటివి అనేక హామీలను ఎగవేశారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను ప్రోత్సహించేందుకు పంట ఉత్పత్తులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి మాటతప్పారని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ ఉన్న హామీలను కూడా పక్కన పెట్టారని అన్నారు. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తింపజేస్తామని అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు. ఆ తర్వాత సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటూ బుకాయించారు. సన్న వడ్లకు సైతం క్వింటాకు రూ.500 బోనస్ సరిగా అమలు కావడం లేదన్నారు. గత యాసంగిలో ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ జమ కాలేదు. యాసంగి, వానాకాలం సీజన్‌లు ముగిసి యాసంగి వచ్చినప్పటికీ బోనస్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దిక్కూ మొక్కూ లేకుండా పోయిందన్నారు.కేసీఆర్ పరిపాలనలో ఠంచనుగా అమలైన రైతు అనుకూల పథకాలన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయన్నారు. అరకొరగా బోనస్ వర్తింపజేసి చేతులు దులుపుకున్న ఘటనలు కళ్ల ముందే సాక్షాత్కారమై నిలుస్తుండగా కాంగ్రెస్ పాలకుల్లో మాత్రం బాధ్యత కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు డిక్లరేషన్‌లో పంటలకు బోనస్ కింద రూ.500 అందిస్తామని పేర్కొని సన్న వడ్లకు మాత్రమే పరిమితం చేసింది. ఇచ్చిన అబద్ధపు హామీని సైతం కాంగ్రెస్ పార్టీ సరైన రీతిలో అమలు చేయడం లేదని వేముల అన్నారు. గడిచిన నాలుగు సీజన్‌లలో బోనస్ చెల్లించిన పరిస్థితులు అరకొరగానే ఉన్నాయి.రైతులంతా ఆశగా బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. క్వింటా సన్న వడ్లకు రూ.500 చొప్పున బోనస్ వస్తే తమకు లాభం జరుగుతుందని సంబుర పడుతుంటే ప్రభుత్వం రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. అసంబద్ధమైన హామీలిచ్చి రైతులను ఆకర్షించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడేమో పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట మార్చడంపై రైతులంతా ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. వరి సాగు చేసే రైతులతో పాటుగా పసుపు, పత్తి, మొక్కజొన్న, అపరాల సాగు చేసే అన్నదాతలంతా బోనస్ ఇవ్వాలన్నారు. సాగులో ఇబ్బందులు, ఇతర పంటల్లో వెలుగు చూసే శ్రమను దృష్టిలో పెట్టుకుని అన్ని పంటలకు క్వింటాకు రూ.500 చొప్పున సాయం అందిస్తే రైతుకు ఉపకారం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు సుమారుగా 25వేల ఎకరాల నుంచి 30వేల ఎకరాల్లో కొనసాగుతుంది.ఏటా జనవరిలో పసుపు పంట చేతికి వస్తుంది. ఈ సమయంలో పసుపు పంటకు కనీస మద్దతు ధర దక్కకపోవడంతో రైతన్నలకు నష్టాలు తప్పడం లేదు. పసుపు సాగు చేసే వారికి బోనస్ అందిస్తే రైతులకు ప్రోత్సాహకంగా ఉండటంతో పాటుగా పసుపు సాగు మరింత పెరిగే వీలుందని అన్నదాతలు చెబుతున్నారు.

# 400 కోట్ల బ్లాక్ మనీ..

**బెంగళూరు, జనవరి27( వెలుతురు):**



కర్ణాటక-గోవా సరిహద్దులోని చోర్లా ఘాట్ అడవుల్లో గతేడాది అక్టోబరులో జరిగిన ఓ చోరీ ఘటన ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. గోవా నుంచి కర్ణాటక మీదుగా మహారాష్ట్రకు వెళ్తున్న రెండు భారీ కంటైనర్లను గుర్తుతెలియని ముఠా అడ్డుకుని, అందులోని భారీ నగదును దోచుకెళ్లింది. శ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ దోపిడీ జరిగిన మూడు నెలల వరకు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఇటీవల నాసిక్‌కు చెందిన సందీప్ పాటిల్ అనే వ్యక్తి తాను కిడ్నాప్‌కు గురయ్యానని, దోపిడీ గురించి తెలుసుకున్నందుకే తనను బంధించారని ఫిర్యాదు చేయడంతో ఈ మెగా ధూమ్ దోపిడి బయటపడింది. ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న మహారాష్ట్ర ప్రభుత్వం ఎస్పీ స్థాయి అధికారినేతృత్వంలో ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా బెల్గాం పోలీసులు కూడా ఈ విచారణలో చేరారు. మూడు రాష్ట్రాల పోలీసులు ఇప్పుడు ఆ మాయమైన కంటైనర్ల కోసం అడవులను జల్లెడ పడుతున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఒక హవాలా ఆపరేటర్‌తో సహా ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ దోపిడీ వెనుక కేవలం దొంగలే కాదు, కొందరు పోలీసు అధికారులు , ఒక ప్రముఖ మత గురువు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కంటైనర్లను అడ్డుకున్న ముఠాకు పోలీసులే సహకరించారని, అసలు బాధితుడు ఎవరో కూడా స్పష్టంగా తెలియకుండా జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. థానేకు చెందిన ఒక బిల్డర్‌కు చెందిన పాత నోట్లను మార్పిడి చేసే క్రమంలో ఈ దోపిడీ జరిగినట్లు సిట్ అనుమానిస్తోంది. అయితే బాధితుడు బయటకు వచ్చి ఫిర్యాదు చేయకపోవడం ఈ కేసులో అతిపెద్ద మిస్టరీగా మారింది. బెల్గాం పోలీసులు నాసిక్ వెళ్లి నిందితులను విచారించేందుకు అనుమతి కోరారు. అయితే, ఆ దోపిడీ నగదు నిజంగానే 400 కోట్లా లేక అంతకంటే ఎక్కు? అన్నది ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది. సంఘటనా స్థలం మూడు రాష్ట్రాల సరిహద్దులో ఉండటంతో, నిందితులు ఎక్కడ నగదును దాచారనే దానిపై క్లూస్ కోసం సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటివరకూ బయటకు వచ్చిన సమచారం చాలా తక్కువ. ఇంకా చాలా బయటకు రావాల్సి ఉంది. గుట్టుగా ముగిసిపోతుందా.. ప్రజలకు తెలిసేలా బయటపెడతారా అన్నది మాత్రం ఇంకా ఎవరికీ తెలియదు.

# ముంబై పాలిటిక్స్‌లో జెన్ జీ హవా..

**- ఏకంగా 12 మంది కార్పొరేటర్ల విజయం**

**ముంబై, జనవరి27( వెలుతురు):**




ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల ఫలితాలు సరికొత్త రాజకీయ ఒరవడికి నాంది పలికాయి. ఈసారి ముంబై ఓటర్లు అనుభవజ్ఞుల కంటే ఉత్సాహవంతులైన యువతకే మొగ్గు చూపారు. 2026 బీఎంసీ ఎన్నికల్లో ఏకంగా 12 మంది జెన్‌జీ అభ్యర్థులు కార్పొరేటర్లుగా విజయం సాధించి కౌన్సిల్ హాల్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. ఇందులో 22 ఏళ్లకే కార్పొరేటర్‌గా ఎన్నికై కశీష్ ఫుల్వారియా చరిత్ర సృష్టించారు. ఆసియాలోనే అత్యంత ధనిక కార్పొరేషన్ అయిన ముంబై బీఎంసీ ఎన్నికలు.. గత కొన్నిరోజులుగా దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచాయి. ఎన్నికలు ముగిసినా మేయర్ ఎన్నిక పెండింగ్‌లో ఉండటంతో అందరి దృష్టి ఇప్పుడు ముంబై మేయర్ ఎవరు అనే దానిపై పడింది. మేయర్ సీటును జనరల్ మహిళకు కేటాయించారు. అయితే ఈ బీఎంసీ ఎన్నికల్లో 12 మంది యువ జెన్‌జీ అభ్యర్థులు కార్పొరేటర్లుగా గెలిచి సంచలనం సృష్టించారు. బీజేపీకి చెందిన 22 ఏళ్ల కశీష్ ఫుల్వారియా అతి పిన్న వయస్కురాలైన కార్పొరేటర్‌గా రికార్డు నెలకొల్పారు. 89 సీట్లతో బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలవగా.. త్వరలో ముంబైకి జనరల్ కేటగిరీ నుంచి మహిళా మేయర్ పీఠం దక్కనుంది. యువ రక్తం రాకతో ముంబై పాలనలో కొత్త మార్పులు రానున్నాయి. మరోవైపు.. ముంబై మున్సిపల్ చరిత్రలోనే అతి పిన్న వయస్కురాలైన కార్పొరేటర్‌గా 22 ఏళ్ల కశీష్ ఫుల్వారియా రికార్డు సృష్టించారు. బీజేపీ తరపున వార్డు నంబర్ 151 (చెంబూరు/కుర్లా) నుంచి పోటీ చేసిన కశీష్ ఫుల్వారియా.. తన సమీప ప్రత్యర్థిపై ఘన విజయం సాధించారు. మాజీ కార్పొరేటర్ రాజేష్ ఫుల్వారియా కుమార్తె అయిన కశీష్ ఫుల్వారియా.. ప్రస్తుతం ఎంబీఏ చదువుతున్నారు. సాంప్రదాయ రాజకీయాలకు స్వస్తి పలికి.. టెక్నాలజీ సాయంతో వార్డు సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈసారి గెలిచిన యువ కార్పొరేటర్లలో కేవలం రాజకీయ వారసులే కాకుండా.. ఉన్నత విద్యావంతులు కూడా ఉండటం విశేషం. వీరిలో హోమియోపతి డాక్టర్ సమన్ అజ్మీ (29), జ్యువెలరీ డిజైనర్ దిశా యాదవ్ (29), ఎంబీఏ గ్రాడ్యుయేట్లు ఉన్నారు. మొత్తం 227 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో బీజేపీ 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించగా.. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన 65, ఏకనాథ్ షిండే శివసేన 29 స్థానాలను దక్కించుకున్నాయి. లాటరీ ప్రకారం.. ఈసారి ముంబైకి జనరల్ కేటగిరీ మహిళ నుంచి మేయర్ ఎంపిక కానున్నారు. మెజారిటీ స్థానాలను దక్కించుకున్న బీజేపీ-షిండే కూటమి నుంచి ఒక మహిళా నేత ముంబై మేయర్‌గా బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయమైంది. ఫిబ్రవరిలో జరగనున్న మేయర్ ఎన్నికల కోసం అప్పుడే ముంబైలో రాజకీయ సమీకరణాలు వేడెక్కాయి. తమ కార్పొరేటర్‌కే మేయర్ పదవి వస్తుందని బీజేపీ నేతలు భావిస్తుండగా.. గత కొన్ని దశాబ్దాలుగా ముంబై మేయర్ పీఠం శివసేనకే ఉందని.. అందుకే ఆ అవకాశం తమకే ఇవ్వాలని.. అప్పుడే తమది నిజమైన శివసేన అని అంతా భావిస్తారని షిండే శివసేన వర్గం పట్టుబడుతోంది. దీంతో మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనేది ఇంకా ఉత్కంఠగానే మారింది.

# కేదార్‌నాథ్, బద్రీనాథ్

**- ఎంట్రీ ఫర్ హిందూస్ ఓన్లీ**

**న్యూఢిల్లీ, జనవరి27( వెలుతురు):**



ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయ ప్రవేశాలపై కీలక ప్రకటన వెలువడింది. ఈ రెండు ఆలయాల్లోకి ఇకపై హిందువులను మాత్రమే అనుమతించాలని బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ప్రతిపాదించింది. మతపరమైన సంప్రదాయాలను కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కమిటీ ఛైర్మన్ తెలిపారు. విశ్వాస కేంద్రాలైన ఈ ధామ్‌లలోకి తమ విశ్వాసాన్ని గౌరవించేవారినే అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదన త్వరలో బోర్డు ముందుంచనున్నారు. దీనికి బోర్డు ఆమోదం లభిస్తుందని భావిస్తున్నారు.దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్ , బద్రీనాథ్ ఆలయాల్లోకి ఇకపై కేవలం హిందువులను మాత్రమే అనుమతించనున్నారు. హిందువులు కాని వారు ఈ ఆలయాల్లోకి ప్రవేశించడానికి వీలు లేకుండా నిషేధం విధించాలని.. బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ప్రతిపాదించింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లోకి ఇకపై హిందువులను మాత్రమే అనుమతించనున్నారు. ఈ విషయాన్ని స్వయంగా బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ బీకేటీసీ ఛైర్మన్ ధ్రువీకరించారు. హరిద్వార్‌లోని కుంభమేళా ప్రాంతంలో 105 ఘాట్‌లలో హిందువులు కాని వారి ప్రవేశాన్ని నిషేధించాలని ప్రతిపాదన వచ్చిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం.బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాలతో పాటు.. బీకేటీసీ పరిధిలోకి వచ్చే మరో 47 ఆలయాల్లో కూడా హిందువులు కాని వారిని ప్రవేశించకుండా నిషేధం విధించేలా చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తోంది. ఈ ప్రతిపాదనను త్వరలో బీకేటీసీ బోర్డు ముందు ఉంచే అవకాశం ఉంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, చాలా మంది భాగస్వాములు దీనికి మద్దతు ఇస్తున్నారు.బీకేటీసీ ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, హిందువులు కానివారిని నిషేధించాలనే ప్రతిపాదన చాలా కాలం నుంచి ఉందని తెలిపారు. "దీనిని ఆదిశంకరాచార్యుల కాలం నుంచీ పాటిస్తున్నారు. మతపరమైన సంప్రదాయాలను కాపాడుకోవడంలో తప్పులేదని మేము భావిస్తున్నాము," అన్నారు. "చారిత్రాత్మకంగా, హిందువులు కాని వారి ప్రవేశం ఆలయాలలో నిషేధించబడింది," అని ఆయన తెలిపారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ని ఉటంకిస్తూ, మతపరమైన వర్గాలకు తమ వ్యవహారాలను నిర్వహించుకునే హక్కు ఉందని, కాబట్టి ఈ నిర్ణయం తీసుకోవడానికి కమిటీకి పూర్తి హక్కు ఉందని ఆయన స్పష్టం చేశారు. "హిందువులు కానివారు" అనే పదాన్ని తప్పుగా అర్థం చేసుకోకూడదని కూడా ఆయన స్పష్టం చేశారు. "మా విశ్వాసాన్ని గౌరవించేవారు స్వాగతించబడతారు. ఈ ధామ్‌లు పర్యాటక కేంద్రాలు కావు, అవి విశ్వాస కేంద్రాలు," అని ఆయన పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. ఉత్తరాఖండ్ ప్రభుత్వం హరిద్వార్‌లోని 105 ఘాట్‌లలో హిందువులు కాని వారి ప్రవేశాన్ని నిషేధించడం గురించి ఆలోచిస్తోంది. అలాగే, హరిద్వార్, రిషికేశ్‌లను 'సనాతన పవిత్ర నగరం'గా ప్రకటించాలని కూడా పరిశీలిస్తోంది. హరిద్వార్ అర్ధ కుంభమేళాతో ఈ ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందని, 1916లో గంగా సభ వ్యవస్థాపకుడు మదన్ మోహన్ మాలవ్యతో జరిగిన ఒప్పందంలోని నిబంధనలను కూడా దీనికి ఉపయోగించుకోవచ్చని వర్గాలు తెలిపాయి. ఈ ప్రతిపాదనలు భక్తులలో చర్చనీయాంశంగా మారాయి. ఆలయాల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, ఇది పర్యాటకులను, ఇతర మతాల వారిని ఎలా ప్రభావితం చేస్తుందో చూడాలి. ఈ విషయంలో భవిష్యత్తులో మరిన్ని పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

# పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ముమ్మాటికీ నిజం

## మెగాస్టార్ వ్యాఖ్యలతో విభేదించిన గాయని చన్మయి శ్రీపాద



చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవని చిరంజీవి చేసిన కామెంట్స్‌తో గాయని చన్మయి శ్రీపాద విభేదించారు. ఇవి లేకుండా సినీ పరిశ్రమ లేదని ఖరాఖండిగా చెప్పారు. సినిమాలో అవకాశం కావాటంటే..లొంగిపోవాలన్నది నిజమని చెప్పారు. పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందని ఆమె అన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇండస్ట్రీలో నిబద్ధత అనే పదానికి పూర్తి భిన్నమైన అర్థం ఉందని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ సమస్య ఎక్కువగా ఉంది. కమిట్‌మెంట్ ఇవ్వకపోతే కొత్త వారికి అవకాశాలు రావు. సాధారణంగా కమిట్‌మెంట్ అంటే వృత్తిపరమైన నిబద్ధత అనే అర్థం. కానీ, ఇండస్ట్రీలో మాత్రం దాని అర్థం వేరు. కొందరు పురుషులు ఈ పదాన్ని ఉపయోగించి మహిళల నుంచి ఏవేవో ఆశిస్తారు. గతంలో ఓ ప్రముఖ సింగర్ ఇండస్ట్రీలో ఎదురైన చేదు అనుభవాలకు భయపడి ఈ రంగాన్నే వదిలివెళ్లిపోయింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంతోమంది ఇక్కడ వేదికలపై స్పీచ్‌లు ఇస్తూనే ఉన్నారని చిన్మయి తెలిపారు. తాను కూడా గతంలో లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. తన తల్లి సమక్షంలోనే ఎంతో నమ్మిన ఒక పెద్దాయన తనతో తప్పుగా ప్రవర్తించాడని అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి ఓ లెజెండ్ అని ఆమె అన్నారు. ఆయన తరంలో నటీనటులంతా ఒకరితో ఒకరు స్నేహభావంతో ఉండేవారని.. పరస్పరం గౌరవించుకునే వారని చెప్పారు. లెజెండ్‌లతో కలిసి వర్క్ చేసిన వారు కూడా తన దృష్టిలో గొప్పవారేనని చిన్మయి తెలిపారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్ గారు' సక్సెస్ మీట్‌లో చిరంజీవి ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. 'సినీ ఇండస్ట్రీ అద్దం లాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితమే వస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలి. ఇది గొప్ప ఇండస్ట్రీ. 'ఇక్కడ నెగెటివ్ పీపుల్ ఉంటారు. చేదు అనుభవాలు ఎదురవుతాయి' అనుకుంటే అది నీ తప్పిదం. నువ్వు నిక్కచ్చిగా ఉంటే ఎవరూ అవకాశం తీసుకోరు. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు . నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు. అయితే చిరంజీవి వ్యాఖ్యలతో చిన్మయి విభేదించారు.

# ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి క్రేజీ అప్‌డేట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ , హరీష్ శంకర్ దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ రాసిన పవర్‌ఫుల్ డైలాగులకు పవన్ తనదైన శైలిలో గొంతును అందించబోతుండటం హైలైట్‌గా మారనుంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. వాస్తవానికి ఆ తేదీన విడుదల కావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం వాయిదా పడటంతో, ఆ స్థానాన్ని 'ఉస్తాద్ భగత్ సింగ్' భర్తీ చేయనున్నట్లు సమాచారం. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఈసారి పర్ఫార్మెన్స్ బద్ధలైపోద్ది' అంటూ ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెప్పగా, ఇప్పుడు డబ్బింగ్ పనులు మొదలవ్వడం సినిమా విడుదలకు అడుగులు వేగంగా పడుతున్నాయనే సంకేతాలను ఇస్తోంది.






# టాలీవుడ్ తారల ట్రావెల్ అడ్వెంచర్..

## 'సోల్ ట్రిప్' టాక్ షో వచ్చేస్తుంది

తెలుగులో టాక్ షోల సందడి కొత్తేమీ కాదు. ఇప్పటికే పలువురు టాలీవుడ్ యాక్టర్లు చేసిన టాక్ షోలు మంచి స్పందన రాబట్టుకున్నాయి. ఇప్పుడు మరో కొత్త టాక్ షో రాబోతుంది. ఇది కొంచెం స్పెషల్ అన్నమాట. ఎందుకంటే తొలిసారి టాలీవుడ్ స్టార్స్‌తో ట్రావెల్ బేస్డ్ టాక్ షో రానుంది. 'సోల్ ట్రిప్' టైటిల్‌తో రాబోతున్నఈ టాక్ షోకు హీరో విజయ్ దాట్ల హోస్ట్‌గా వ్యహరిస్తున్నాడు. పోస్టర్, అన్వేషి సినిమాల్లో నటించిన విజయ్ దాట్ల హోం బ్యానర్ గండభేరుండ ఆర్ట్స్‌పై ఈ సెలబ్రిటీ టాక్ షోను నిర్మిస్తుండటం విశేషం. టాక్ షో సీజన్ 1ను ముగించుకుని.. పాపులర్ ఓటీటీ ఛానల్‌లో త్వరలోనే విడుదల చేయబోతున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా సోల్ ట్రిప్‌టాక్ పోస్టర్‌ను విడుదల చేశారు. జగపతిబాబు, శ్రీకాంత్, స్టార్ కమెడియన్ అలీ, హీరోయిన్స్ శివానీ రాజశేఖర్, శివాత్మిక రాజశేఖర్, వర్మ బొల్లమ్మ సీజన్ 1లో సందడి చేయబోతున్నట్టు పోస్టర్ ద్వారా హింట్ ఇచ్చేశారు మేకర్స్. టాలీవుడ్ సెలబ్రిటీలకు సంబంధించిన వ్యక్తిగత ప్రయాణం, అడ్వెంచరస్ ఎక్స్‌పీరియన్స్, నిజమైన సంభాషణల లాంటి అంశాలపై ఈ షో ఫోకస్ పెట్టబోతున్నట్టు మేకర్స్ చెబుతున్నారు.

# ఎన్టీఆర్ అభిమానులకు పండగవార్త

## మేలో దేవర-2 షూటింగ్ మొదలు





ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది. 'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు

# విలనిజం పండించాలనుందన్న తరుణ్ భాస్కర్

## ఓంశాంతితో కల నెరవేరిందన్న ఈశా రెబ్బా

ప్రతినాయకుడిగానూ సత్తాచాటాలని ఉందని నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ అన్నారు. నటుడిగా కంటే డైరెక్టర్‌గా ఉండడమే తనకు ఇష్టమన్నారు తరుణ్ భాస్కర్. కానీ, జీవితంలో ఒక్కసారైనా పూర్తి నెగెటివ్ రోల్‌లో నటించాలనే కోరిక ఉందన్నారు. ఆయన, ఈషారెబ్బా జంటగా నటించిన



చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడు. మళయాల మూవీ 'జయ జయ జయ జయహే' కి రీమేక్‌గా రూపొందిన ఈ సినిమా జనవరి 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తరుణ్ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. ఇకపోతే ఎప్పట్నుంచో తాను ఎదురు చూస్తున్న పాత్ర ఈ సినిమాతో దొరికిందని, దాంతో ఇందులోని శాంతి పాత్రని వందశాతం మనసుపెట్టి చేశానన్నారు ఈషారెబ్బా. స్వతహాగా తనకు యాక్షన్ ప్రధానమైన సినిమాలంటే ఇష్టమనీ, ఈ సినిమాలోని యాక్షన్ కోణం కూడా తనకు ఎంతో తృప్తినిచ్చిందన్నారు. అచ్చ తెలుగు కథానాయికైన ఈషారెబ్బా 'ఓం శాంతి శాంతి శాంతిః' చిత్రంలో నటించారు. ఇందులో తరుణ్‌భాస్కర్ కథానాయకుడు. మంచి కథతో రూపొందిన సినిమా ఇది. అబ్బాయిలు, అమ్మాయిలు... అందరూ కనెక్ట్ అయ్యే బలమైన కథ. ఆలోచన రేకెత్తించే సందేశం ఉన్నా, అది కూడా హాస్యకోణంలోనే ఉండటం ఈ సినిమా ప్రత్యేకత. నేను శాంతి అనే యువతిగా కనిపిస్తా. కరోనా సమయంలో నేను నేర్చుకున్న మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఈ పాత్రకి బాగా పనికొచ్చిందన్నారు. గోదావరి నేపథ్యంలో సాగే ఈ కథలో పాత్రలన్నీ ఆ యాసలో మాట్లాడుతుంటాయి. నేను పుట్టి పెరిగింది తెలంగాణలో అయినా, మా అమ్మ తరపు బంధువులంతా రాజమండ్రికి చెందినవారే. అక్కడికి పండగలప్పుడు వెళ్లి వచ్చేదాన్ని. దాంతో నాకు ఆ యాస మాట్లాడటం పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. తరుణ్‌భాస్కర్ మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుని డబ్బింగ్ చెప్పారు. సినిమాలో చెంపదెబ్బకు సంబంధించిన సన్నివేశాలు చాలానే ఉంటాయని ముందే తెలుసు. అయితే చట్నీ అంటిన చేత్తో కొట్టే సన్నివేశంలో నిజంగానే గట్టిగా కొట్టారు తరుణ్ భాస్కర్. సన్నివేశం పండాలని, చట్నీ ముఖానికి అంటుకోవాలని దర్శకుడు నిజంగానే కొట్టమన్నారట. ఆ సన్నివేశంలో కనిపించే నా కన్నీళ్లు నిజమైనవే. సన్నివేశం పూర్తయ్యాక నిజంగానే ఏడ్చేశానన్నారు.

# జననాయగన్‌కు మరోమారు చుక్కెదురు

## సింగిల్ బెంచ్ తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు




విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన్' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జన నాయగన్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు జనవరి 9న మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీని విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. జనవరి 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని నేడు సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది.

# 20 ఏళ్లు పూర్తిచేసుకున్న హ్యాపీ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మూవీ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటి. కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2006లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ చిత్రం నేటితో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను షేర్ చేశారు. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల కాలాన్ని పూర్తి చేసుకున్న వేళ, తన జర్నీలో ఇది అత్యంత ఆనందాన్ని ఇచ్చిన చిత్రమని బన్నీ గుర్తుచేసుకున్నాడు. అద్భుతమైన విజన్‌తో ఈ కథను తెరకెక్కించిన దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహ నటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజా సంగీతాన్ని, సాంకేతిక నిపుణుల కృషిని ప్రశంసిస్తూనే, తన తండ్రి అల్లు అరవింద్ మరియు గీతా ఆర్ట్స్ సంస్థ అందించిన మద్దతును ఆయన కొనియాడారు. మలయాళంలో కూడా ఘనవిజయం సాధించి అక్కడ బన్నీకి బలమైన ఫ్యాన్ బేస్‌ను సంపాదించి పెట్టిన ఈ సినిమా జ్ఞాపకాలను అభిమానులు ప్రస్తుతం ట్రెండ్ చేస్తున్నారు.



# రణబాలిలో ఎఐ ఉపయోగించలేదు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రాబోతున్న 'రణబాలి' టైటిల్ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ వీడియోలోని అద్భుతమైన విజువల్స్ చూసి, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రూపొందించినదని పలు జర్నలిస్ట్‌లతో పాటు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ వార్తలపై దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ స్పందిస్తూ.. 'రణబాలి' గ్లింప్స్‌లో ఎక్కడా ఏఐ వాడలేదని స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఇందులోని ప్రతి ఫ్రేమ్‌ను సాంకేతిక బృందం ఎంతో కష్టపడి సంప్రదాయ పద్ధతుల్లోనే డిజైన్ చేసిందని, కేవలం ఈ చిన్న వీడియో కోసమే తమ టీమ్ కొన్ని నెలల పాటు శ్రమించిందని ఆయన వెల్లడించారు. 'టాక్సీవాలా' తర్వాత రాహుల్ దర్శకత్వంలో వస్తున్న ఈ పీరియడ్ డ్రామా 1854 -1878 మధ్య బ్రిటిష్ పాలన కాలం నాటి వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతోంది. రష్మిక మందన్న 'జయమ్మ' పాత్రలో నటిస్తుండగా, అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. విజయ్ దేవరకొండను ఒక వీరుడిలా చూపిస్తూ భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న విడుదల కానుంది.

# అందుబాటులో వాట్సాప్ సేవలు

**- హెలికాప్టర్ ద్వారా జాయ్ రైడ్**



**ములుగు,జనవరి27( వెలుతురు):**

జాతర సమాచారం కోసం తొలిసారి ప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 76589 12300 నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపితే రూట్ మ్యాప్, ట్రాఫిక్ తదితర పూర్తి వివరాలు అందుతాయి.జాతరలో మొబైల్ నెట్ వర్క్‌కి అంతరాయం కలగకుండా 27శాశ్వత టవర్లు, 33తాత్కాలిక పద్దతిలో టవర్లు, 450వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా 196ట్రాన్స్‌ఫార్మర్లు, 911విద్యుత్ స్థంబాలు, 65.75కి.మీ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయగా, 350మంది విద్యుత్ సిబ్బందిని, 28డీజిల్ జనరేటర్లను అందుబాటులో ఉంచారు. జంపన్నవాగు వద్ద భక్తులకు స్నాన ఘట్టాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు 119తాత్కాలిక గదులు, స్నానాలకు, తాగు నీటి కోసం బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ (బీవోటీ)లను ఏర్పాటు చేశారు. జంపన్నవాగులోకి లక్నవరం నుంచి నీటిని వదలటంతో పాటు మూడు ఫీట్లకు మించి ప్రవాహం లేకుండా ఇసుక చదును చేశారు. 210మంది గజ ఈతగాళ్లు, 12సింగరేణి రెస్క్యూ బృందాలు, 10 ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. 15ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268÷ర్గ÷టైర్లను అందుబాటులో ఉంచారు. జాతరలో మొత్తం 1,418ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. మేడారం భక్తుల కోసం టూరిజం శాఖ హనుమకొండ నుంచి మేడారం వరకు హెలికాప్టర్ సేవలను ప్రవేశ పెట్టింది. అలాగే జాతరలో జాయ్ రైడ్ కోసం కూడా ఏర్పాట్లు చేసింది.

# మేడారంలో ముందస్తు మొక్కులు

**- పక్షం రోజులుగా లక్షల్లో భక్తులు రాక**



**ములుగు,జనవరి27( వెలుతురు):**

మేడారం వనదేవతలు సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి మహా జాతరకు ముందుగా మొక్కులు చెల్లించుకున్నారు. ఎత్తుబంగారం(బెల్లం), పూలు, పండ్లు, చీరె, సారె, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. యాట మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం చేరుకున్న భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి, కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించారు. ఇప్పటికే లక్షల్లో వచ్చి దర్శించుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. శివసత్తుల పూనకాలు, డోలు వాయిద్యాలతో వనదేవతల గద్దెలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో మేడారం పరిసరాలన్నీ కిటకిటలాడాయి. గత పక్షం రోజులుగా లక్షల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు, పోలీసులు అంచనాలు వేశారు. మేడారం వనదేవతలను దర్శించుకోవడానికి ముందస్తుగా తరలివస్తున్న భక్తులకు దేవాదాయ శాఖ అధికారులు 24గంటలపాటు సమ్మక్క- సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు దేవతల గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేశారు. పగలు భక్తుల రద్దీ అధికంగా ఉంటున్న నేపథ్యంలో గద్దెల గేట్లకు తాళాలు వేస్తున్నారు. రాత్రిళ్లు మాత్రం భక్తుల తాకిడి తక్కువగా ఉంటుండడంతో గేట్లు తీసి నేరుగా తల్లుల గద్దెలను దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేశారు.

# మేడారం కోసం మీడియా ఉత్సాహం

**- దేశవిదేశాల నుంచి ఫోటోగ్రాఫర్లు, విలేకర్లు రాక**



**ములుగు,జనవరి27( వెలుతురు):**

మేడారం జాతరలో మీడియా మేనేజ్‌మెంట్ అనేది అత్యంత ప్రధానమైనది, కీలకమైనది, సంక్లిష్టమైనది. అయితే సాంకేతికత పెరిగిన కారణంగా మీడియా కవరేజ్ చాలా సులువుగా మారింది. ఒక్క సెల్‌ఫోన్‌తో ప్రపంచ వ్యాప్తంగా సమాచారన్ని చేరవేసే అవకాశం రావడంతో జాతరలో ప్రత్యేకతలను విలేకరులు ఎప్పటికప్పుడు తమ కార్యాలయాలకు చేరవేస్తుంటారు. ఇంకా చెప్పాలంటే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు పోటీపడి జాతరను కవర్ చేయడం చూస్తున్నాం. ఈ జాతర జరిగే నాలుగు ర ఓజులే కాకుండా నెల ముందునుంచి తరవాత ఓ పక్షం రోజుల వరకు నిరంతరం ప్రతి సూక్ష్మ అంశాన్ని ప్రజలకు తెలియజేస్తుంటారు. ఈ జాతర కవరేజీకి డీపీఆర్వో కార్యాలయం నుంచే దాదాపు వెయ్యి మీడియా పాస్‌లు జారీచేయడం, దానికితోడు మరో రెండు వందలకు పైగా దేశ, విదేశీ జర్నలిస్టులు కవరేజీ చేసేందుకు చేస్తారు. జాతరపై అధ్యయనం చేసేందుకు, జాతర అంశాలను తమ కెమెరాల్లో బంధించేందుకు ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు కూడా వస్తారు. గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సంప్రదాయాలను తమ కథనాలతో పాటు, ఫోటోల ద్వారా అందించేందుకు ఉత్సాహం చూపుతారు.

# ఈయేడు 600 హుండీల ఏర్పాటు

**- డిజిటల్ చెల్లింపులకు సైతం అవకాశం**

**ములుగు,జనవరి27( వెలుతురు):**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులు వేసే కానుకల కోసం ఈసారి 600 హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో 470 హుండీలను ఏర్పాటు చేశారు. వనదేవతల గద్దెల ప్రాంగణం పెరగడంతో ఆ మేరకు హుండీల సంఖ్యను పెంచాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. వీటికి పోలీసు శాఖ కూడా అనుమతి ఇచ్చింది. ఇది వరకు సమ్మక్క, సారలమ్మ జాతర గద్దెల ప్రాంగణం చిన్నదిగా ఉండేది. జాతర జరిగిన మూడు రోజులు భక్తులతో క్రిక్కిరిసి పోయేది. దీనితో హుండీలను ఏర్పాటు చేయడానికి చాలినంత స్థలం ఉండేది కాదు. ఈ సారి అలాంటి పరిస్థితి ఉండదు. రూ101 కోట్ల వ్యయంతో తల్లుల గద్దెలను ఆధునీకరించారు. గద్దెల ప్రాంగణాలను గతంలో కన్నా విస్తరించారు. శిలాస్థంభాలతో సుందరీకరించారు. ఈ దృష్ట్యా ఈ సారి హుండీలను 600 వరకు ఏర్పాటు చేయాలని



నిర్ణయించారు. గత జాతర వరకు భక్తులు తమ కానుకల ను హుండీలో మాత్రమే వేసే అవకాశం ఉం డేది. ఈసారి డిజిటల్ పేమెంట్ల అవకాశం కల్పించారు. జాతర ప్రాంగణంలో క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచారు. భక్తులు స్కాన్ చేసి తమ కానుకలను నగుదు రూపంలో ఫోన్ ద్వారా చెల్లించవచ్చు. దీంతో సాంప్రదాయిక గిరిజన జాతర ఆధునికతను సంతరించుకున్నట్లయింది. మేడారం జాతర అంటే బంగారం (బెల్లం). జాతర వచ్చిందంటే బెల్లం కొనుగోళ్లు జోరుగా సాగుతాయి. కోరిన కోర్కెలు నెరవేరితే నిలువెత్తు బంగారం ఇస్తామని మొక్కుకోవడం ఆనవాయితీ. తులాభారం వేసి నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. భక్తులు నిలువెత్తు బంగారం చెల్లిస్తామన్న మొక్కును చెల్లించుకుంటున్నారు కానీ అదిపూర్తిగా బెల్లం రూపంలో కాదు. భక్తు లు ఇది వరకటిలా తమ బరువును బట్టి తూగే బెల్లాన్ని మొత్తంగా కొనడంలేదు. మొత్తం బరు వులో తూగే బెల్లంలో ఒకటింట మూడో వంతు బెల్లం కొని మిగతా మొత్తాన్ని ఆ విలువ మేర కు నగదు రూపంలో హుండీలో వేస్తున్నారు. దీని వల్ల బెల్లాన్ని గద్దెల వరకు మోసుకు వెళ్లే శ్రమ తగ్గడమే కాకుండా అంత బెల్లాన్ని పంచిపెట్టడంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలుగుతున్నాయి. మరికొందరు భక్తులు బెల్లం బదులు చెక్కెర కొనుగోలు చేస్తున్నారు.

# వాహనాల ట్రాఫిక్ అతిపెద్ద సమస్య

**- విధించిన రూట్లలోనే వెళ్లేలా చర్యలు**

**- రోడ్డు పక్కన వాహనాల నిలుపడం నిషేదం**

**- వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్**

**వరంగల్,జనవరి27( వెలుతురు):**

భక్తులు మేడారం జాతరకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టినట్లు జాతర ట్రాఫిక్ ఇన్‌ఛార్జి, వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. వాహనాలను నిరంతరంగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. రోడ్డు పక్కల ఎక్కడా వాహనాల పార్కింగ్‌కు వీలులేదన్నారు. వివిధ రూట్లను సిద్ధం చేశామని, ఆయా రూట్లలోనే వాహనాలు వెళ్లేలా నిబంధనలు విధించామని అన్నారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తుంటామని అన్నారు. 4,500 మంది పోలీసులను నియమించినట్లు పేర్కొన్నారు. మొత్తం 18 సెక్టార్లుగా విభజించామని, సెక్టార్‌కు డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి మేడారం మహా జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా జాతర ట్రాఫిక్ ఏర్పాట్లను వివరించారు. జాతరకు వెళ్లేందుకు ఒక దారి, తిరిగి వచ్చేందుకు మరో దారిని ఏర్పాటు చేశామని అన్నారు. తిరిగి వచ్చేప్పుడు నార్లపూర్, చలివాడు, రేగొండ, పరకాల, గుడెప్పాడ్, కరీంనగర్ వెళ్లే వాహనాలు పరకాల నుంచి పోవాల్సి ఉంటుందన్నారు. వివిధ మార్గాల ద్వారా వచ్చేవారికి మేడారం పరిసర ప్రాంతాల్లోనే పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని, సెక్టార్ల




వారీగా పార్కింగ్ ఉంటుందని అన్నారు. ఒకటి నిండిన తర్వాత మరొకటి నింపుతారు. ఇలా పూర్తి స్థాయిలో వాహనాలను నిలిపిన తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల్లో కూడా పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఓఆర్‌ఆర్ నుంచి దామెర మీదుగా వెళ్లాల్సి ఉంటుందని, నగరంలోకి వస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు. వాహనదారులు జాతీయ రహదారులపై ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నిలుపవద్దని అన్నారు. పస్రా వరకు ఒకే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. వీవీఐపీ, వీఐపీ పాస్‌లు ఉన్నవారికి మాత్రమే తాడ్వాయి నుంచి అనుమతి ఉంటుంది. మేడారంలో సూచించిన స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు వస్తే జాతీయ రహదారిపై 35 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశాం. ట్రాఫిక్ ఎక్కడైనా నిలిచిపోతే వాహనాలను వెంటనే హోల్డింగ్ పాయింట్‌కు తరలించి క్లియర్ చేస్తాం. అధికారులు కూడా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు.

# పనిలోపనిగా అక్రమార్కుల ఇసుకదోపిడీ

**- అధికారులు పట్టించుకోవడంలేదంటున్న ప్రజలు**

**నిజామాబాద్,జనవరి27( వెలుతురు):**

భీమ్‌గల్ మండలంలో ఇసుక దందాకు అడ్డూ అదుపులేకుండా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. విడుతల వారీగా అడ్డాలు మారుస్తూ ఇసుక దోపిడీకి పాల్పడుతు న్నారు. వీరికి నాయకులు, అధికార యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై గ్రామంలో కొందరు డయల్ 100 నంబర్‌కు ఫిర్యాదు చేయగా, పోలీసులు వచ్చి పరిశీలించి వెళ్లిపోయారు. మున్సిపల్ ఎన్నికల హడావుడిలో పార్టీలు, నాయకులు ఉండగా అక్రమార్కులు రహస్యంగా ఇసుకను తరలించడం చేస్తున్నారు. ఒక రోజు గ్యాప్ ఇచ్చి తిరిగి రాత్రి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అయినా అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం గమనార్హం. ఇటీవల గ్రామంలో ఉన్న కప్పల వాగు నుంచి ఇసుక తవ్వకాలకు అక్రమార్కులు స్థానిక గ్రామ కమిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం ప్రకారం మూడు రోజుల క్రితం అర్ధరాత్రి పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో వాగులోకి ప్రవేశించి ఇసుకను గ్రామ శివారులోని హైస్కూల్ పక్కన డంపు చేశారు. అక్కడి నుంచి లారీలు, టారస్ బండ్లలో పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు.అర్ధరాత్రి వేళ అందినకాడికి దోచుకుపోతున్నారు. అధికారంలోకి వచ్చిందే ఆలస్యం మండలంలోని కప్పలవాగుపై నాయకులు దండయాత్ర చేస్తున్నారు. మండలంలో ఇసుక లభించే ప్రాంతాలు కనిపిస్తే చాలు తవ్వుకుంటున్నారు. మొన్నటి వరకు బడాభీమ్‌గల్, తర్వాత భీమ్‌గల్, అనంతరం సికింద్రాపూర్, తాజాగా బెజ్జోరా వాగులో ఇసుక తవ్వకాలు



చేపట్టిన అక్రమార్కులు ఇప్పుడు మండలంలోని గోన్‌గొప్పుల్ వాగులోకి ప్రవేశించారు. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నీటి నిల్వలు తగ్గుతాయని అంటున్నారు. తంలో రెండు మూడు రోజులు పెద్ద మొత్తంలో ఇసుకను డంపులు చేసి ఒకేసారి లారీలు, టారస్ బండ్లలో పట్టణ ప్రాంతాలకు తరలించేవారు. భారీ ఇసుక డంపులతో ప్రజల కండ్లలోకి వస్తున్నామని భావించిన ఇసుకాసురులు, ఈ సారి కొత్త ఎత్తుగడ వేశారు. ముందుగానే నిర్ణయించిన స్థలంలో టారస్ బండ్లు, లారీలు సిద్ధంగా ఉంచి, వచ్చిన ఇసుకను వచ్చినట్లు జేసీబీ సాయంతో భారీ వాహనాల్లో నింపుతున్నారు. దీంతో తెల్లవారే సరికి ఖాళీ మైదానం దర్శనమిస్తుంది. ఎవరైనా దాడులు, తనిఖీలు చేసినా అక్కడ ఏమీ కనిపించకుండా ముందు జాగ్రత్త పడుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో నాయకుల మద్దతుతోనే ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. గ్రామాలకు ఆదాయం ఆశ చూపించి, వీడీసీల పేరుతో గ్రామస్తుల నోరు నొక్కేస్తున్నారు. ఇసుక దోపిడీని అరికట్టి, సహజ వనరులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

**- మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు**

**- అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి**


**సంగారెడ్డి,జనవరి27( వెలుతురు):**

సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు.

అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దన్నారు. ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# మేడారం వచ్చే భక్తుల కోసం రూట్ మ్యాప్

**- వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం పోలీసుల గైడ్**



**ములుగు,జనవరి27( వెలుతురు):**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఈ నెల 28 నుంచి 31వరకు జరగనున్న సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం పోలీసులు ప్రత్యేక ర్యూట్ మ్యాప్‌ను రూపొందించారు. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, జనగామ, వరంగల్ నుంచి ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులు వరంగల్ మీదుగా ములుగు, పస్రా, వెంగళాపూర్, నార్లాపూర్ మీదుగా మేడారంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. వీరు తిరుగు ప్రయాణం నార్లాపూర్, బయ్యక్కపేట, కమలాపూర్ క్రాస్, భూపాలపల్లి మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇక మహారాష్ట్ర, కాళేశ్వరం, భూపాలపల్లి, మంచిర్యాల, గోదావరిఖని, ఆదిలాబాద్, కరీంనగర్ నుంచి వచ్చే ప్రైవేటు వాహనాలు కమలాపూర్ క్రాస్ వద్ద నుంచి రాంపూర్, గొల్లబుద్దారం, బయ్యక్కపేట, నార్లాపూర్ మీదుగా మేడారం సమీపంలోని ఊరట్టం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల వరకు చేరుకోవాలి. వీరు తిరిగి అదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కొత్తగూడెం, భద్రాచలం, చర్ల, ఖమ్మం నుంచి వచ్చే ప్రయాణికులు ఏటూరునాగారం, చిన్నబోయినపల్లి మీదుగా ఊరట్టం పార్కింగ్ స్థలాలకు అనుమతించనున్నారు. వీరు తిరిగి ఇదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఇక వీఐపీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు మేడారం వచ్చేందుకు తాడ్వాయి రూట్‌ను పోలీసులు ప్రత్యేకంగా కేటాయించారు. వీరు తిరిగి అదే దారిలో వచ్చి వెళ్లేలా ఏర్పాట్లు చేపట్టారు.

# వరంగల్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం

**- టూ వీలర్‌ను వేగంగా ఢీకొన్న టిప్పర్**

**- ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న డాక్టర్ మృతి**

**వరంగల్, జనవరి27 ( వెలుతురు):**

వరంగల్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న వైద్యురాలు మృతిచెందారు. మ్టటెవాడ ఎస్సై శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా చించోలి మండలం బత్తంపల్లికి చెందిన ఎస్.మమతారాణి వైద్యురాలిగా పనిచేస్తున్నారు. నగరంలోని హంటర్‌రోడ్డులోని ఫాదర్ కొలంబో ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది నారాయణపేట జిల్లాకు చెందిన డాక్టర్ రాఘవేంద్రతో ఆమెకు వివాహం జరిగింది. సోమవారం రాత్రి విధులు ముగించుకొని భర్తతో కలిసి హంటర్ రోడ్డు మీదుగా బైక్‌పై ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో ఏడు మోరీల కూడలి వద్దకు రాగానే వెనక నుంచి వచ్చిన టిప్పర్ వారి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు కింద పడిపోయారు. 9 నెలల గర్భిణిగా ఉన్న మమతా రాణి తీవ్రంగా గాయపడటంతో స్థానికుల సహాయంతో భర్త నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందారు. టిప్పర్ డ్రైవర్ అన్సారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఝార్ఖండ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com